# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY




ఒంటిపూట బడులపై కీలక నిర్ణయం..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 22 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 49/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## పోసానికి బెయిల్ మంజూరు

**గుంటూరు:** ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ కేసులో పోసానికి బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు పోసాని బెయిల్ పిటిషన్ శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన గుంటూరు కోర్టు.. బెయిల్ ను మంజూరు చేసింది. బుధవారం నాడు పోసాని బెయిల్ పిటిషన్ పై తీర్పును

2

## ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు

- కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది
- వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తాం
- ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తాం
- భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారు
- ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడాడు
- భారాస హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దాం
- రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దాం : కోమటిరెడ్డి

**హైదరాబాద్:** గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శాసన సభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు



## కశ్మీర్‌లో ఇప్పుడు... సాధారణ పరిస్థితులు..!!

కశ్మీరీ యువకులు ఇప్పుడు ఉద్యోగాలు చేసుకుంటున్నారని, గతంలో జరిగినట్లు ఉగ్రవాదులకు సానుభూతిగా ఆందోళనలు జరగట్లేదని అమిత్ షా అన్నారు.

ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోంది

- కశ్మీర్‌లో ఇప్పుడు సినిమాహాళ్లు నిండుతున్నాయి..యువకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు
- గత ప్రభుత్వాల పనితీరుపై మండిపాటు..అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయి
- "జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు..
- మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి
- ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి..
- ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల
- కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది...జీ20 సమావేశాలు జరిగాయి...
- 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి
- స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టుబడులు పెరిగాయి..
- ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు
- చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది
- రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం..
- రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశాం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2 లో

**ఢిల్లీ:** ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం రాజ్యసభలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల పని



తీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. "జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటున్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టుబడులు పెరిగాయి" "ఉరి,

## విశాఖకు నాలుగు నెలల్లో... కొత్త మాస్టర్ ప్లాన్

విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో అధికారులు, విశాఖ ఎమ్మెల్యేలతో సమావేశం

- మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం...
- ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష..
- ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం..
- విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించా..
- టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి
- విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి..
- వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశం
- భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం
- వైకాపా హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది : మంత్రి నారాయణ

2 లో



**అమరావతి:** నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో అధికారులు, విశాఖ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో



## దేశంలోని ప్రతీ రాష్ట్ర రాజధానిలో... తిరుపతి వెంకన్న ఆలయం!



### సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ముందుకొస్తే ఆలయ నిర్మాణాలు చేపడతాం
- ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట్ల ఆలయాలు నిర్మిస్తాం
- తిరుమల వెంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యం
- శ్రీవారి ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలి
- టీటీడీలో అన్యమత ఉద్యోగులను వేరే శాఖలకు బదిలీ చేయడానికి ఆదేశాలిచ్చాం
- ఇతర మతస్థులు ఉంటే ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూస్తాం
- ఇతర మత సంస్థల్లోనూ హిందువులు పనిచేయకుండా చర్యలు తీసుకుంటాం
- అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవసేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టబోతున్నాం
- తానెప్పుడూ ప్రజాహితం కోసమే పనిచేస్తా..గడిచిన 5 ఏళ్లలో చాలా దారుణాలు జరిగాయి
- తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తా..తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి
- ఏడుకొండలను ఆనుకొని ముంతాజ్ హోటల్ కు అప్పట్లో అనుమతిచ్చారు..
- ఈ ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదు..: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఈ మేరకు దిశానిర్దేశం చేస్తామన్నారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహకరించినట్లయితే ఈ ప్రాజెక్టు అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలని, శ్రీవారి ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని ఆదేశించారు.



దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకన్న ఆలయాల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ముందుకొస్తే ఆలయ నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ మేరకు టీటీడీకి దిశా నిర్దేశం చేశామన్నారు సీఎం. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట్ల ఆలయాలు నిర్మిస్తామని, అందుకోసం ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమని అన్నారు. శ్రీవారి ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను వేరే శాఖలకు బదిలీ చేయడానికి ఆదేశాలిచ్చామన్నారు. ఇతర మతస్థులు ఉంటే ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూస్తామన్నారు. ఇతర మత సంస్థల్లోనూ హిందువులు పనిచేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవసేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. తానెప్పుడూ ప్రజాహితం కోసమే పనిచేస్తానని పేర్కొన్నారు. గడిచిన 5 ఏళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని తెలిపారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఏడుకొండలను ఆనుకొని ముంతాజ్

..2వ పేజీలో

సూర్య



## దేశంలోని ప్రతీ రాష్ట్ర రాజధానిలో...

# తిరుపతి వెంకన్న ఆలయం!

**(మొదటిపేజి తరువాయి)** హోటల్‌కు అప్పట్లో అనుమతిచ్చారని, 20 ఎకరాలు కేటాయించిన ఎకరాలతో పాటు 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు కేటాయింపులను రద్దు చేశామని వెల్లడించారు. ఈ ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదన్నారు సీఎం చంద్రబాబు.





**అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం...** తిరుమల వెంకన్న భక్తులకు టీటీడీ అందజేసే అన్నప్రసాద వితరణకు సీఎం కుటుంబం ఒకరోజు అయ్యే ఖర్చును విరాళంగా అందజేసింది. సీఎం మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రూ.44 లక్షలను టీటీటిడి ఖాతాకు జమ చేసింది. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం కు చేరుకున్న సీఎం కుటుంబ సభ్యులు అన్నప్రసాదాలు వడ్డించారు. స్వయంగా సీఎం కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. భక్తులతో మాట్లాడి, టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు.

## కశ్మీర్‌లో ఇప్పుడు....

# సాధారణ పరిస్థితులు..!!

**(మొదటిపేజి తరువాయి)** పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశాం" అని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## విశాఖకు నాలుగు నెలల్లో

# కొత్త మాస్టర్ ప్లాన్

**(మొదటిపేజి తరువాయి)** మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు.

# ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు

**(మొదటిపేజి తరువాయి)** వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు.

## హిస్టారికల్ మూమెంట్.. బొగ్గు ఉత్పత్తిలో కొత్త చరిత్ర లిఖించిన ఇండియా!


**భారతదేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించింది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. అత్యాధునిక సాంకేతికత సమర్థవంతమైన మైనింగ్ పద్ధతులకు నిదర్శనం. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఆర్థిక వృద్ధికి ఇది తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నాడు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారతదేశం గ్లోబల్ ఎనర్జీ లీడర్‌గా ఎదగడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు.**

పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న భారత్.. ఆ మార్క్‌ను సాధించింది. ఒక బిలియన్ టన్నుల



బొగ్గు ఉత్పత్తితో కొత్త చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో అధికారిక అకౌంట్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "హిస్టారికల్ మూమెంట్. భారతదేశం 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించింది! అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన పద్ధతులతో, మేము ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన, బాధ్యతాయుతమైన మైనింగ్ నిర్వహించాం. ఈ విజయం మా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఉపయోగపడుతుంది. అలాగే ఆర్థిక వృద్ధికి కూడా తోడ్పడుతుంది. ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశం గ్లోబల్ ఎనర్జీ లీడర్‌గా ఎదిగే మార్గంలో ఉంది. దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా పనిచేస్తున్న బొగ్గు రంగం, అంకితభావంతో పనిచేసే శ్రామిక శక్తికి మంత్రి హృదయపూర్వక అభినందనలు. ఈ మైలురాయిని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి, నిబద్ధతకు కృతజ్ఞతలు" అంటూ రాసుకొచ్చారు.

## తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం..



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మనవడు నారా దేవాంశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు సీఎం చంద్రబాబుకు ఆలయ మహాద్వారం వద్ద తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అర్చకులు లాంఛనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనా యకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం తరిగొండ వెంగమాంబ సత్రంలో దేవాంశ్ పేరుతో అన్నదానం నిర్వహించారు. చంద్రబాబు, కుటుంబ సభ్యులు ప్రసాదాలు వడ్డించారు. మధ్యాహ్నం తిరుమల నుంచి బయలుదేరి చంద్రబాబు హైదరాబాద్ చేరుకుంటారు.

## ఒంటిపూట బడులపై

# కీలక నిర్ణయం..

**ఉదయం 6.30 నుంచి 10.30 వరకే తరగతులు**

**మార్చిలోనే మాడు పగులతోంది. ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో. ఊహించుకుంటేనే భయం వేస్తుంది. ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వచ్చేవారు.. వేడి గాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒడిశా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.**



ఎండలు మండిపోతున్నాయ్.. తొమ్మిది దాటితే బయటకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఒడిశా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉదయం 6.30 నుంచి 10.30 వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని నిర్ణయించింది. ఫస్ట్ క్లాస్ నుంచి 12వ తరగతి వరకు ఈ వేళల్లేనో క్లాసులు నిర్వహించనున్నారు. పిల్లల భద్రత, ఆరోగ్యం తమకు ప్రధానమని అందుకే ముఖ్యమంత్రి సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఒడిశా విద్యా శాఖ మంత్రి నిత్యానంద గోండ్ వెల్లడించారు. అదే విధంగా పిల్లల కోసం చల్లని నీళ్లు, ORS అందుబాటులో ఉంచామన్నారు.

**ఆంధ్రాలో...**ఇక ఏపీలో సైతం ఒంటిపూట బడుల్లో స్వల్ప మార్పులు చేసింది ఎన్డీయే సర్కార్. టెన్త్ ఎగ్జామ్స్ జరుగుతున్న స్కూళ్లలో ఒంటిపూట బడుల ప్రారంభ సమయం మధ్యాహ్నం 1.30 గంటలకు మార్చాలని నిర్ణయించింది. ఇప్పటివరకు 1.15 గంటలకే స్కూల్స్ ప్రారంభమయ్యేవి. మిగిలిన స్కూళ్లకు ఉదయం 7:45 గంటల నుంచి 12:30 గంటల వరకు తరగతలు నిర్వహించనున్నారు. టెన్త్ ఎగ్జామ్ సెంటర్స్ ఉన్న స్కూల్స్‌లో మాత్రం.. మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు ఉంటాయి.

**తెలంగాణలో...** తెలంగాణలో సైతం ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు పని చేయనున్నాయి. అయితే, పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు నిర్వహిస్తున్నారు.

# పోసానికి బెయిల్ మంజూరు

**(మొదటిపేజి తరువాయి)** వాయిదా వేసిన కోర్టు.. ఈరోజు(శుక్రవారం) బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రముఖ రచయిత,నటుడు పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈనెల 21కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోసాని బెయిల్ పిటిషన్‌పై రెండ్రోజుల క్రితం విచారణ జరగగా .. న్యాయస్థానం ఇవ్వాల్టికి వాయిదా వేసింది. కోర్టు ఉత్తర్వుల



మేరకు.. గుంటూరు జిల్లా జైలులో ఉన్న ఆయన్ను మంగళవారం కస్టడీలోకి తీసుకున్న సీఐడీ పోలీసులు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ కార్యాలయంలో ఉ.11 గంటల నుంచి మ.2 గంటల వరకు విచారించారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఫర్ ప్రొహిబిషన్/ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ్నుంచి పోసానిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకి తరలియిచారు. ఈ కేసులో బుధవారం కోర్టులో విచారణ జరిగింది. శుక్రవారం తిరిగి విచారించిన కోర్టు.. పోసానికి బెయిల్ మంజూరు చేసింది.

## ఒక్క ఫోన్‌తో అమరరాజను

# తరిమేశారు

### వైకాపా సర్కారుపై మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం

### కూటమి ప్రభుత్వం వచ్చాక.. 'జిందాల్' వెళ్లి పోయిందంటూ బొత్స వ్యాఖ్య

### పరిశ్రమలపై మండలిలో వాడీవేడి చర్చ

**వైకాపా ప్రభుత్వంలో ఒకే ఒక్క ఫోన్ కాల్‌తో అమరరాజ కంపెనీని రాష్ట్రం నుంచి తరిమేశారని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు.**

**అమరావతి:** వైకాపా ప్రభుత్వంలో ఒకే ఒక్క ఫోన్ కాల్‌తో అమరరాజ కంపెనీని రాష్ట్రం నుంచి తరిమేశారని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. సాఫ్ట్‌వేర్, అండర్‌వేర్ కంపెనీలనూ వదల్లేదని, రాజధాని అమరావతిని విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. ఒడిశా రాష్ట్రంతో సంప్రదింపులు జరుపుతున్న ఆర్సెలార్ మిత్తల్ కంపెనీని ఒక్క జూమ్ కాల్‌తో రాష్ట్రానికి రప్పించి, రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఇదీ గత సర్కారుకు, కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడా అని వివరించారు. పెట్టుబడి పెడతామంటూ ఏ కంపెనీ ముందుకు వచ్చినా రెడ్‌కార్పెట్ పరిచి ఆహ్వానిస్తామని, చివరకు వైఎస్ జగన్... మరో భారతీ సిమెంట్ పరిశ్రమను పెడతానన్నా సహకరిస్తామని చెప్పారు. రాష్ట్రానికి కంపెనీలు రావాలి... యువతకు ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గురువారం మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. '3 రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు 67 కంపెనీల సీఈవోలతో సమావేశమయ్యారు. అధికారుల కంటే ముందుగానే ఇండియా పెవిలియన్‌లోకి వెళ్లి కూర్చునేవారు. 28 రంగాలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నించారు. అదే వైకాపా ప్రభుత్వ హయాంలో దావోస్‌లో 11 రోజులు పర్యటించి 46 మందినే కలిశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అగ్రిమెంట్ దశలోనే ఆగిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ఈ సందర్భంగా పెట్టుబడులు, పరిశ్రమల రాకపై... మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతుండగా... 'అమరరాజ కంపెనీని వైకాపా వారు రాష్ట్రం నుంచి తరిమేశారు' అని తెదేపా సభ్యులు కొందరు అన్నారు. దీనికి బొత్స... 'ఎస్' అని స్పందిస్తూనే.. 'కూటమి అధికారంలోకి వచ్చాక జిందాల్ పరిశ్రమ రాష్ట్రం నుంచి తరలివెళ్లి మహారాష్ట్రలో పెట్టుబడి పెట్టింది. అమరరాజ వెళ్లింది వాస్తవమైతే... జిందాల్ వెళ్లిందీ వాస్తవమే. మా ప్రభుత్వంలో సరాసరిన ఏడాదికి 15 వేల ఉద్యోగాలిచ్చాం. అధికారుల వద్ద అన్ని వివరాలూ ఉన్నాయి. అవసరమైతే దీనిపై సభ్యులతో జాయింట్ మీటింగ్ పెడదాం' అని అన్నారు. మంత్రి కేశవ్ కలుగజేసుకుంటూ... 'పరిశ్రమ రాష్ట్రం నుంచి వెళ్లడం వేరు... తరిమేయడం వేరు' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ప్రమాణస్వీకారం రోజునే పీపీఏలు రద్దు చేస్తామని జగన్ ప్రకటించి కంపెనీలన్నింటినీ భయభ్రాంతులకు గురిచేశారు' అని మండిపడ్డారు.

## తెలంగాణ హైకోర్టులో...

# యాంకర్ శ్యామలకు చుక్కెదురు

**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆమె తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. అయితే కోర్టులో శ్యామలకు చుక్కెదురైంది. ఆ డీటేల్స్ తెలుసుకుందాం పదండి...**



బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో తెలంగాణ హైకోర్టులో యాంకర్ శ్యామలకి చుక్కెదురైంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆమె పిటిషన్ వేయగా.. అందుకు కోర్టు నిరాకరించింది. శ్యామలను అరెస్టు చేయవద్దని పోలీసులకు సూచించిన ధర్మసనం.. విచారణకు సహకరించాల్సిందేనని ఆమెకు స్పష్టం చేసింది. నోటీసులు ఇచ్చి శ్యామలను విచారించవచ్చని కోర్టు పోలీసులకు తెలిపింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారాన్ని తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. బెట్టింగ్‌లు, గేమింగ్స్ పేరుతో ప్రజల జీవితాల్ని అతలాకుతలం చేస్తున్న వారికి అడ్డుకట్ట వేయాలని ఆదేశాలివ్వడంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్న బెట్టింగ్ బాధితుల వివరాల సేకరించారు. ఈ బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 25 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. తెలంగాణ వ్యాప్తంగా నమోదైన కేసుల ఆధారంగా%ొ% ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. ఇందులో బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. ఇక సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు.. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా.. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో %ు+జూదీ% చర్యలు తీసుకొంటున్నారు. మరోవైపు బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్తుంది. సినీ ప్రముఖుల విషయంలో న్యాయ సలహా తీసుకుని ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో.. భారీగా లబ్ధి పొందిన సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లుకు బెట్టింగ్ యాప్స్ కంపెనీల నుంచి ఏ విధంగా డబ్బులు అందాయి, ఏయే మార్గాల్లో ఈ డబ్బులు ప్రమోటర్లు తీసుకున్నారనే కోణంలో.. వారి బ్యాంకు లావాదేవీలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కేసులు నమోదైన వారి సన్నిహితులు, కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలపై కూడా పోలీసులు ఓ కన్నేసినట్లు సమాచారం. మరోవైపు బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌ను పోలీసులు విచారించారు. అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్ ఫోన్లు స్విచాఫ్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరికొంతమంది ఇన్‌ఫ్ల్యూయెన్సర్లు అందుబాటులోకి రాలేదు. ఇక విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోర్టుకు వెళ్లిన శ్యామలకు చుక్కెదురైంది . శ్యామలను అరెస్ట్ చేయొద్దని పోలీసులకు సూచిస్తూనే.. విచారణకు సహకరించాలని ఆమెను ఆదేశించింది కోర్టు.

## వేసవి లో మామిడి పండ్లు తినే ముందు..

# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి

కాబట్టి సహజంగా పండిన మామిడి పండ్లను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం అవసరం. సహజంగా పండిన మామిడి పండ్లు కొద్దిగా గట్టిగా ఉంటాయి. కానీ రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లు ఎక్కువగా మెత్తగా ఉంటాయి. సహజంగా పండిన మామిడి పండ్లపై చిన్న చిన్న గీతలు, కొద్దిగా మచ్చలు ఉండొచ్చు. కానీ అవి ప్రమాదకరం కావు. కానీ రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లపై ఆకస్మికంగా మచ్చలు ఏర్పడటాన్ని గమనించవచ్చు. ఇవి అసహజంగా కనిపిస్తాయి. సహజంగా పండిన మామిడి పండ్లు వేరువేరు రంగుల్లో కనిపిస్తాయి. కొన్ని చోట్ల పసుపు, కొన్ని చోట్ల ముదురు నారింజ రంగులో ఉంటాయి. కానీ రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లు పూర్తిగా ఒకే రంగులో మెరిసిపోతాయి. అవి అసహజంగా ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కాబట్టి మీరు కొనేటప్పుడు ఈ తేడాను గమనించండి.

### ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో

# ఏకగ్రీవపై హర్షం

**రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎమ్మార్పీఎస్ కృతజ్ఞత వందనాలు**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 21 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీ వ ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేఎల్ స్వామి దాస్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం గుంతకల్ మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు





మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రివర్గానికి సహకరించిన ఎమ్మెల్యేలుకు అందరికీ పేరుపేరునా మాదిగ దండోరా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ గుంతకల్ మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు కేంద్రంలో సుప్రీంకోర్టు ద్వారా తీర్పు రావడానికి సహకరించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి , మాదిగ జాతి తరపున ధన్యవాదములు తెలుపుతున్నాము అన్నారు. అంతేకాకుండా మాదిగలకు ఎస్సీ ఉప వర్గీకరణ ఫలాలు అందించాలని మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ,20 మంది యువకులతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పరిచి 30 ఏళ్లుగా సుదీర్ఘమైన పోరాటం చేసి ఎన్నో అడ్డంకులను అధిగమించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసిన మాదిగ అమరవీరులకు ఎస్సీ వర్గీకరణ విజయం అంకితం, అన్నారు.అదేవిధంగా మాదిగ కుల పెద్దలు గౌరవనీయులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ 2010 లోనే సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ కోసం రేవు పిటిషన్ వేసిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గౌరవ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం వలన మాదిగ జాతి యా వత్తు మాదిగ కులస్తులందరూ పోరాటం ఫలితంగా పెద్దలకు అమరులకు పేరుపేరునా కృతజ్ఞతలు అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవకు హార్షం వ్యక్తం చేస్తూ , రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ హార్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం లో మాదిగల పక్షాన న్యాయం గెలిచింది ధర్మం గెలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి జన్నే మస్తానయ్య మాదిగ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ టౌన్ యువసేన నాయకులు రాజేష్ మాదిగ సుమంత్ మాదిగ మాతయ్య మాదిగ బాబు మాదిగ డేనియల్ మాదిగ చింతకుంట శ్రీనివాసులు మాదిగ వినోద్ మాదిగ చంద్రశేఖర్ మాదిగ వన్నూరప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### పాలకుల నిర్లక్ష్యమా లేక ఆ వార్డు

# ప్రజల దౌర్భాగ్యమా

**ధర్మవరం మార్చి 21 సూర్య న్యూస్** : పట్టణం లో 26 వ వార్డు మహాత్మా గాంధీ. ఎంజి. కాలనీలో శుక్రవారం సి.పి.యం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఆలకుంట మారుతీ, అయూబ్ ఖాన్, జెవి రమణ ఆధ్వర్యంలో. వార్డు ప్రజలును కలిసి వారు ఎదురుకుంటున్న సమస్యలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జంగాలపల్లి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో



25 సంవత్సరాల కింద ఏర్పడిన ఈ వార్డులో ఇప్పటికి ప్రజలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారు ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఏప్రభుత్వం కానీ అధికారులు కానీ ఈ వార్డు సమస్యలపై దృష్టి పెట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న ప్రధాన సమస్యలు త్రాగునీరు, విద్యుత్ లైట్లు, రోడ్లు, డ్రైనేజీ వంటివి కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులును పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికి ప్రభుత్వ అధికారులలో చలనం లేదన్నారు.అధికార పార్టీ నాయకులు ప్రజల సమస్యలపై కనీసం ఆలోచించ లేదని, అవార్డులో ఉన్న సచివాలయ సిబ్బందిగాని, ఆ వార్డు కౌన్సిలర్ గాని, అక్కడి సమస్యలు పరిష్కరించలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు చేయలేదన్నారు. ఓట్ల కోసమే నాయకులు ప్రజలతో కలుస్తారని, ఎన్నికల అనంతరం వారి సొంత సంపాదన పై ఉన్న శ్రద్ధ, పేద ప్రజలకిచ్చిన మాటపై లేదన్నారు.ఈ వార్డులో త్రాగునీరు పది రోజులకి ఒక్కసారి వదులుతున్నారని, అసలే వేసవి కాలం కావడంతో ఇక్కడ నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది అన్నారు.ఇక్కడ ఉన్న బోరు చెడిపోయి చాలా కాలం అవుతుంది అని. బోరుని మరమ్మత్తు చేయకుండా అందులో ఉన్న పైపులని బయటికి తీసి వేసి ఒక సంవత్సర కాలమైనా ఇప్పటికి మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.ఈ వార్డులో నెలకొన్న సమస్యలపై పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగే నిరసన కార్యక్రమంలో వారికీ వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాదర్ బాషా, సిఐటియు నాయకులు హైదర్ వలి స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## యనగండ్ల గ్రామంలో సంచార చికిత్స

**సి బెళగల్ మార్చి 21 సూర్య న్యూస్** మండలంలో ని యనగండ్ల గ్రామములో అసంక్రమిత వ్యాధుల సర్వేని సంచార చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ రఘు పరిశీలించారు, అనంతరం నోడల్ అధికారి మాట్లాడుతూ శారీరక వ్యాయామం లేకుండా ఒకే చోట కూర్చుని పని చేస్తే అనారోగ్యం పాడవుతుందని .జీవన ఆహార శైలిలో వచ్చిన మార్పులతో యెక్కువ మంది అనారోగ్యం బారినపడుతున్నారని తెలిపారు. రక్తపోటు, షుగర్, థైరాయిడ్ , క్యాన్సర్ తో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు,మన పూర్వీకులు ఆహార పద్దతి,శ్రమాధారిత జీవనశైలితోనే వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు,ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్.మిథున్ కుమార్ రెడ్డి ,సామాజిక ఆరోగ్య అధికారి చిన్నయ్య, ఆరోగ్య కార్యకర్త జయమ్మ,ఆశ కార్యాలర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# సొంత ప్రయోజనం కోసం పాకులాడుతున్న జనసైనికులు..?

### పార్టీ నిబంధనలు తుంగలో తొక్కిన నాయకులు..?

**పామిడి మార్చి 21 సూర్య న్యూస్** : జనసేన పార్టీ వ్యవస్థాపకుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గత 12 సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రజల కోసం పార్టీ స్థాపించి ప్రజలకు పని చేయాలన్న ఉద్దేశంతో ఎన్ని అవమానాలు పడ్డ ఏమాత్రం వెనకాడకుండా గ్రామ స్థాయిలో పార్టిని గుర్తింపు ఉండే విధంగా చూడలని ఉదేశంతొ పంచాయతీరాజ్ శాఖ మంత్రి తీసుకుంటే,దీనికి విరుద్ధంగా గుంతకల్లు నియోజకవర్గం లో మాత్రం కొంతమంది నాయకులు ఏమాత్రం పార్టికోసం పని చేయకుండా వారి సొంత ప్రయోజనాలు చేసుకుంటూ పార్టి లోకి ఎవరైనా వచ్చి పార్టీ కోసం పని చేస్తామంటే వారు వద్దు వీరు వద్దు మనం ఉంటేనే మనం అభివృద్ధి చెందుతామనే విధంగా చేస్తున్నారని జనసేన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావోస్తున్న కొని గ్రామలలొ జనసేన కార్యకర్తలు కలిసి కార్యక్రమాలు చేసిన పాపాన పోలేదు. మండల అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు కేవలం వారి పనులు వారు చూసుకుంటూ ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికోసం కూటమి నాయకులతో ఏమాత్రం మాట్లాడకుండా పార్టీ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పార్టీలోకి ఎవరైనా వస్తే ఎందుకు వస్తారు వారు పార్టీలోకి వారు వస్తే మన పెత్తనాలు సాగవు వారు రాకూడదని నిజమైన కార్యకర్తలతో పదవి ఆశిస్తున్న నాయకులు యదేచ్ఛంగా చెబుతున్నారు. నిజంగా పార్టీ పైన అభిమానం ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం పార్టీ కోసం పనిచేసే నాయకుడు ఎవరు వచ్చిన వారిని స్వాగతించి పార్టీ కోసం కలిసి పనిచేస్తామని చెబుతున్నరు.పార్టీ కోసం పని చేసే వారికి ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా ఎవరికి వారే యమునా తీరంలా ఉంటూ జనసేన పార్టీని తుంగలో తొక్కుతూ కేవలం కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ కన్నతల్లి లాంటి జనసేన పార్టీ సమావేశాలకు మాత్రం ఎక్కడా హాజరు కాకుండా కూటమి నాయకులు వచ్చినప్పుడు మాత్రమే ఫోటోలకు ఫోజులు ఇవ్వడం గమనార్హం. ఏ పని చేద్దామన్న కూటమి నాయకులతో పని చేస్తాం కూటమికి వచ్చే వాట కచ్చితంగా స్థానిక ఎమ్మెల్యే ఇచ్చి అందరికీ న్యాయం చేస్తాడు. కానీ కొంతమంది జనసైనికులు మాత్రం ఏకంగా జనసేన పార్టీని మరిచి కేవలం తెలుగుదేశం పార్టీ కోసమే పని చేస్తున్నట్లు ఉంది. గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు లేకుండా కనిషం జనసేన కాండువలు లేకపొవడంతొ అనుమానాలు వక్తవం చెసి జనసేనుకులు గుసగుస లాడుతూన్నారు చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమం అమాంతం తెలుగుదేశం పార్టీ నాయకుల సన్మాన కార్యక్రమంల జరగడంపై పలువురు జనసేన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకులపై జిల్లా నాయకులు దృష్టి సారించి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ, కూటమి ప్రభుత్వంలో కలిసి పొయె విధంగా చూడాలని మండల జనసైనికులు కోరుతున్నారు.

### 22 నుంచి కె జి బి వీల్లో ప్రవేశాలకు...

## దరఖాస్తులు చేసుకోండి : ప్రిన్సిపాల్ షాహీన్

**తుగ్గలి మార్చి 21సూర్య న్యూస్** : మండల కేంద్రమైన తుగ్గలి లోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో (కె జి బి వి) 2025-26 విద్యా సంవత్సరంకు సంబంధించి ప్రవేశాలకు అర్హులైన వారు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ షాహీన్ తెలిపారు. శుక్రవారం తుగ్గలి లోనే కేజీబీవీ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రిన్సిపల్ షాహీన్ మాట్లాడుతూ మార్చి 22వ తేదీ నుండి ఆసక్తి,అర్హత గల బాలికలు ఏప్రిల్ 11వరకు ఆన్లైన్లో https:apkgbv.apcfss.in/అప్లై చేసుకోవాలని ఆమె తెలిపారు. కేజీబీవీల్లో 6 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు,అలాగే 7,8,9,10, తరగతిలో మిగిలి వున్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. అనాథలు,బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ ,పేద ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ ,భీపీఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల పేరెంట్స్ వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ 1.40 లక్షలు మించకుండా ఉండాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ తెలియజేస్తామని తెలిపారు.

### గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చడం....

## నా పూర్వ జన్మ సుకృతం

**లేపాక్షి ఆలయ చైర్మన్**

**హిందూపురం మార్చి 21సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ శుక్రవారం దాదాపు 50 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్థులకు(గర్భిణి లకు )భోజనం ఉచితంగా అందజేయడం నా పూర్వ జన్మ సుకృతం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.



### రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి :డాక్టర్ భార్గవ్

**పులివెందుల మార్చి 21 సూర్య న్యూస్:** పట్టణం లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రం లో శుక్రవారం ఇంపాక్ట్ ఫౌండర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ బృందం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేయాలని ఉద్దేశంతో యువకులు వచ్చి రక్తదానం చేసిన యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ ట్రైనర్ రమేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ వైద్యులపై దుష్ప్రచారం ఆపాలి

**గన్నవరం మార్చి 21సూర్య న్యూస్** : నియోజవర్గం లో హనుమాన్ జంక్షన్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం - కృష్ణ, హనుమాన్ జంక్షన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభ హాస్పిటల్ ఏలూరు వారి సౌజన్యంతో డాక్టర్ పి సునీల్ సందీప్ (ఎమ్.ఎస్ ఆర్తో) ముఖ్య అతిథిగా సిండికేట్ ఫంక్షన్ హాల్ నందు మీటింగ్ నిర్వహించి అనంతరం విలేకుల సమావేశంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు బి.వెంకట రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రాంబాబు, జిల్లా కోశాధికారి కే.రంగారావు లు మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ స్వయం జోవనోపాధిని సాగిస్తున్న ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు గ్రామీణ వైద్యుల మీద వివిధ సంస్థలు దుష్ప్రచారం ఎక్కువైందని సమాజంలో 108 , 104 వంటి వైద్య సదుపాయాలు లేక, పూర్వం ఆశ వర్కర్స్ లేకముందు గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో ఎటువంటి రవాణా సౌకర్యాలు అందుబాటులో లేని రోజులలో ప్రాణాపాయస్థితి ఉన్న రోగులకు తక్షణ ప్రాథమిక వైద్య సేవలు అందించి ఆ తదుపరి క్వాలిఫైడ్ వైద్యులకు రిఫర్ చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి. గత దశాబ్ద కాలంగా సమాజంలో కొంత మెరుగైన వైద్య సదుపాయము విలేజ్ క్లినిక్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం క్వాలిఫైడ్ వైద్యులు పెరుగుతున్న క్రమములో గ్రామీణ వైద్యులను పోటీదారులుగా భావించి ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు యాంటీబయోటిక్ స్టెరాయిస్ అధికంగా వాడుతున్నారనే ఒక దుష్ప్రచారాన్ని వివిధ సంస్థల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకట రాజు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే అందించే గ్రామీణ వైద్యుల జీవనోపాధిని దెబ్బతీయ వద్దని అభ్యర్థించారు. ప్రజాభిమానంతో ప్రజల విశ్వాసములో ఫ్యామిలీ డాక్టర్స్ గా పిలువబడుతున్న గ్రామీణ వైద్య వ్యవస్థను నిర్వీర్యం పరిచే చర్యలు సమాజంలో మంచిది కాదని చెప్పారు.ఇటువంటి విషయాలను విస్తృతంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించేందుకు అనంతపురంలో ఈనెల 24 25 తేదీలలో రాష్ట్ర ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం 13 జిల్లాల ప్రతినిధులతో ఫెడరేషన్ అధ్యక్షులు జి.ఎస్.ప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు.ఈసమావేశమునకు హనుమాన్ జంక్షన్ ఏరియా అధ్యక్షులు కె . నరసింహారావు,జిల్లా అధ్యక్షులు బి . వెంకటరాజు కలిదిండి,జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.రాంబాబు, ఉయ్యూరుజిల్లా కోశాధికారి కె .రంగారావు, హనుమాన్ జంక్షన్ జిల్లా అదనపు కార్యదర్శి వి . జగదీష్ తోట్లవల్లూరు,ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.ఉమా మహేశ్వరరావు కైకలూరు జిల్లా కార్యదర్శి పి .శ్రీనివాసరావు హనుమాన్జంక్షన్, జిల్లా ఫస్ట్ ఎయిడ్ ఎడ్యుకేషన్ చైర్మన్, రవి ఏలూరుజిల్లా సాంస్కృతిక మండలి చైర్మన్ ప్రసాదరావు, నందిగామజిల్లా సాంస్కృతిక మండలి వైస్ చైర్మన్ బి.బావయ్య కూచిపూడి హనుమాన్ జంక్షన్ ఏరియా కార్యదర్శి కోట చైతన్య హనుమాన్ జంక్షన్ ఏరియా కోశాధికారి ప్రతాప్ మారియు జిల్లా ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మరియు ఏరియా కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట మార్చి21 సూర్య న్యూస్** చింతలపూడి బార్ అసోసియేషన్ న్యాయవాది జి వనిత పై అక్రమ దాడిని ఖండిస్తూ అదే విధంగా న్యాయవాది పట్ల పోలీసులు నిర్లక్ష్య ప్రవర్తనను నిరసిస్తూ.జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో శుక్రవా రం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలి యజేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లా డుతూ 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలుకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు,శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు,ప్రతాప రెడ్డి, కిషోర్, అశోక్ , నరేష్, చిన్న గాంధీ, అంకమ్మ రాజు,బూడిద నరసింహరావు, భిక్షమయ్య, కరిసే రత్నబాబు,గురువుల రాజు, మహంతి,తదితరులు పాల్గొన్నారు.




# రొయ్యల కంపెనీలలో అకస్మాత్తుగా తనిఖీలు

**కొడవలూరు మార్చి 21 సూర్య న్యూస్** రొయ్యల ఫ్యాక్టరీలో తనిఖీ చేశారుజిల్లాలో ఉన్న రొయ్యల కంపెనీలలో ఇతర రాష్ట్రాల నుండి చిన్న పిల్లలను తీసుకొచ్చి పనులు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు జాయింట్ కమిటీ తనిఖీలు నిర్వహించడం జరిగిందని ,జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్ తెలిపారు .కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని అంజేయ సిఫుడ్స్ రొయ్యల కంపెనీలో మైనర్లు ఎవరైనా పనిచేస్తున్నారా లేదా అని జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని అంజేయ సిఫుడ్స్ రొయ్యల కంపెనీలో మైనర్లు ఎవరైనా పనిచేస్తున్నారా లేదా అని జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించారు .ఈ సందర్భంగా అధికారులు రొయ్యల ప్రోసెసింగ్ యూనిట్ లో ఉన్న బాలికలను తనిఖీ చేసి వారి ఆధార్ కార్డులు సేకరించి ,కంపెనీలో ఎంతమంది పనులు చేస్తున్నారో వారి వివరాలు తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్ మాట్లాడుతూ , జిల్లాలో ఇప్పటివరకు పన్నెండు రొయ్యల కంపెనీలు తనిఖీ చేయడం జరిగిందని , కంపెనీలో పనులు చేసే వారు వారి ఆధార్ కార్డులు మార్చుకుని కొందరు పనులు చేస్తున్నారని అవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక వచ్చిన వెంటనే మైనర్లు ఉన్నారని వస్తే ఆ కంపెనీపై కేసులు నమోదు చేసి కఠిన చెర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . ఈ తనిఖీల్లో లేబర్ డిపార్ట్మెంట్ , ఐసిడిఎస్ , పోలీస్ , ఫిషరీ ,ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ , సి డబ్ల్యు సి ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు .



సూర్య

శనివారం 22 మార్చి, 2025

### హజ్ యాత్రికుల కు ఎంబార్ కేషాన్
# వసతి కల్పించాలి

**జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు అజాద్**



**చింతలపూడి మార్చి 21 సూర్య న్యూస్** విజయ వాడ విమానాశ్రయం నుండి హజ్ యాత్రికుల కోసం ఎంబార్కేషన్ వసతి కల్పించాలి అని జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు ఎస్ కె.అజాద్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.శుక్రవారం మీడియా ముందు మాట్లాడుతూ హజ్ యాత్రికులు హజ్ యాత్ర చేయడానికి విజయవాడ నుండి సౌకర్యంగా ఉంటుంది అని,మన రాష్ట్రం నుండి వెళ్ళే వారికి ఎంబార్ కేషన్ వసతి నీ తీసివేయడం ముస్లిం లకు అన్యాయం చేసినట్లే అని అజాద్ అన్నారు.వెంటనే మన రాష్ట్రం ప్రభుత్వం,మన రాష్ట్రానికి చెందిన పౌర విమాన సహాయ శాఖ మంత్రి రామోహన్ నాయుడు స్పందించి హజ్ యాత్రికుల కు ఎంబార్ కేషన్ వసతి కల్పించాలి అని కోరారు.దీనిపై కేంద్రం పునః ఆలోచన చేయాలని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### రిషి గోవనంకి ఫ్యాన్లు అందించిన...
# స్ఫూర్తి సేవా సమితి

**డోన్ మర్చి 21 సూర్య న్యూస్** గోసేవ అత్యంత పుణ్యఫలమని, గోవులకి సేవ చేయడం వల్ల సకల దేవతలకు పూజలు చేసినట్లే అని గుత్తి మండలం మార్నేపల్లి గ్రామంలో ఉండే రిషి ప్రకృతి గోవనం నిర్వాహకురాలు ఎన్నారై వైద్యురాలు మాధవి అన్నారు. డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు దాతల నుంచి సేకరించిన 15000 విలువ చేసే 7ఫ్యాన్లను స్ఫూర్తి సభ్యులు డాక్టర్ మాధవికి అందించారు. ఈ సందర్భంగా రిషి గోశాలలోని గోవుల సంరక్షణ కోరుకు అవసరమైన ఫ్యాన్లను అందించిన డోన్ ప్రాంత దాతలకు పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ, సేకరించి గోశాలకి అందించిన స్ఫూర్తి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు, రాము, మోహన్ రెడ్డి, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఆద్ధకంపై ముగిసిన శిక్షణ



**జగ్గయ్యపేట మార్చి21 సూర్య న్యూస్ :** మండలంలోని గరికపాడు గ్రామంలో ఉన్న డా కె ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె అచ్యుతరాజు అధ్వర్యంలో వ్యవసాయ మహిళలు, పురుషులు, యువతి యువకులకు గుడ్డలపై ఇకో ఫ్రెండ్లి రసాయన రంగుల అద్దకం మరియు ముద్రణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది.గృహవిజ్ఞాన శాస్త్ర వేత్త డా ఆర్ ప్రబావతి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభావతి సహజరంగుల తయారీ, వాటితో బట్టలపై ఎలా ముద్రించాలో నేర్పారు.అనంతరం హజరు అయిన వారికి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు,సిబ్బంది పాల్గొన్నారు.


### చివరి రోజు బార్ అసోసియేషన్...
# అధ్యక్ష ప్యానెల్ ఎన్నికకు నామినేషన్లు

**పత్తికొండ మార్చి 21సూర్య న్యూస్ :** పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్యానెల్ ఎన్నిక కోసం చివరి రోజు నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్ష బరిలో ఉన్న డి.బాలభాష ప్యానెల్ అభ్యర్థులు ఎన్నికల అధికారి ఎ.మైరాముడికి ఎన్నికల పత్రాలను అందించారు. అధ్యక్ష బరిలో ఉన్న డి.బాల బాష ప్యానెల్స్ బరిలో ఉపాధ్యక్షులుగా అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరీగా రాజశేఖర్ నాయుడు, ట్రెజరర్ గా వాసుదేవ నాయుడు, లైబ్రరీ అండ్ జాయింట్ సెక్రెటరీగా చిన్న మునయ్య నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మైరాముడు మాట్లాడుతూ... పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష మరియు ప్యానెల్స్ సభ్యుల నామినేషన్లను ఈనెల 20వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించామని తెలిపారు. 22వ తేదీ వచ్చిన నామినేషన్లను పరిశీలిస్తామని, 23వ తేదీ నామినేషన్లు విత్ డ్రా ఉంటాయని, 27వ తేదీ గురువారం బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికలు ఉంటాయని, అదే రోజు సాయంత్రం 4 నుండి 5 గంటల లోపు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారి ఎల్లారెడ్డి, సహాయ ఎన్నికల అధికారి నెట్టేకల్లు, న్యాయవాదులు మల్లికార్జున, నరసింహాచారి, సోమప్ప, దామోదరాచారి, జటంగి రాజు, సురేంద్ర కుమార్, సుధా కృష్ణ, నాగలక్ష్మయ్య, మధు, రవితేజ, రవి తదితరులు పాల్గొన్నారు.



### లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన
# జనసేన నాయకుడు చక్రి

**హిందూపురం మార్చి 21సూర్య న్యూస్** పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి (చక్రి) తన జన్మదిన శుభ సందర్భంగా హిందూపురం పట్టణంలో గాంధీ సర్కిల్లో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి 50వేల 116 రూపాయలు విరాళంగా అందజే శారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి చక్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విరాళం అందజేసిన చక్రీ కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి ఆకుల ఉమేష్, నిమ్మకాయల రాము, జనసేన పార్టీ నాయకులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

**బందోబస్తుతో పోలీసు పహారా, పెట్రోలింగ్...ఫుల్ ఫ్లెజడ్ గా హాజరైన విద్యార్థులు**

**మణుగూరు మార్చి 21 సూర్య న్యూస్:**








పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా పది పరీక్షలు శుక్రవారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఉన్న స్కూళ్ల టెన్త్ విద్యార్థులందరికి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్, సత్యభాస్కర, సి టైప్ ఎక్స్లెంట్, శ్రీ చైతన్య స్కూల్లో పరీక్ష కేంద్రాలను కేటాయించారు. 9 గంటలకే కేటాయించిన సెంటర్లకు విద్యార్థులు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్ణయిత సమయంలో వచ్చిన విద్యార్థులను హాల్ టికెట్లు చూసి క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోపలికి పంపించారు. విద్యార్థులు హాల్ టికెట్ల నెంబర్లతో కన్ఫ్యూజ్ కాకుండా పరీక్ష కేంద్రాలకు ప్రవేశించే ముందు గేటు వద్ద పరీక్ష సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండలం మొత్తం 901 మంది టెన్త్ విద్యార్థులు ఉన్నారు. మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష కు ఒక్కరూ కూడా గైర్హాజరు కాకుండా అందరూ హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారిణి స్వర్ణ జ్యోతి తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డి ఓ, ఏఎన్ఎమ్, కానిస్టేబుల్ ను ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీరు, ఫర్నిచర్ వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఐదు పరీక్ష కేంద్రాల వద్ద సిఐ సతీష్ కుమార్, ఎస్ఐ మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణుగూరు సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ టెన్త్ పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాఫీగా జరగడానికి పోలీసు వారి తరుపు నుండి అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, కేంద్రాల సమీపంలో 100 మీటర్ల లోపు ఉన్న జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్లు పరీక్ష ముగిసే వరకు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఉదయం 9:30 కి మొదలైన పరిక్ష మధ్యాహ్నం 12:30 కి ప్రశాంతంగా ముగిసిందన్నారు.


### ప్రకృతి వ్యవసాయంపై రైతులకు కలిగే లాభాలు
# మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్

**సి బెళగల్ మార్చి 21 సూర్య న్యూస్** మండలం కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ రవిసాగర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ 2025–2026 కార్యాచరణ ప్రణాళికల తయారు కోసం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయధికారి మల్లేష్ కుమార్ హాజరు కావడం జరి గింది. ఈ సందర్భంగా వ్యవసా యాధికారి మల్లేష్ మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయశాఖ మరియు సెర్ప్ శాఖల సమన్వయంతో ఖరీఫ్ 2025 –2026 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు.అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయాలని అన్నారు.అలాగే పెరటి తోటల పెంపకం గురించి,నవధాన్యాల సాగు గురించి చెప్పడం జారీ.ఈ కార్యక్రమంలో ఎంటి వెంకటేష్,సెర్ప్ సీసీలు శ్రీను,గుండమయ్య, వ్యవసాయా సహాయకులు శశిదేవి, నాగన్న, నాయక్, చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శేఖర్,వెంకటేష్, పరుష, తరుణ్,రాహుల్,రమేష్,వీర శేఖర్, వెంకటేష్ మరియు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



### పోషన్ భీ - పడాయి భీ రెండవరోజు
# శిక్షణా తరగతులు

**చౌడేపల్లి మార్చి 21సూర్య న్యూస్:** మండలం లోని అన్ని అంగన్ వాడి కార్యకర్తలకు మండల పరిషత్ పాఠశాల చౌడేపల్లి నందు పోషన్ బీ – పడాయి భీ అనే కార్యక్రమం పైన మూడు రోజుల శిక్షణాతరగతులను ప్రారంభించారు.ఈ నవచేతన కార్యక్రమం లో బిడ్డ పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరముల పిల్లల కు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరుగుతాయో తెలియజేశారు. ఆదర్శశీల కార్యక్రమం క్రింద మూడు సంవత్సరాల నుండి ఆరుసంవత్సరాల పిల్లలు అంగన్ వాడి కి రావడానికి కాస్ట్ మరియు నో కాస్ట్ తో మెటీరియల్ తయారుచేసుకోవచ్చునని తెలియజేశారు.సున్నా నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ ఎలా చేయాలో తెలిపారు.కేంద్రప్రవేశ పెట్టిన నూతన విధానం విడియో ద్వారా అంగన్ వాడి కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్లు సులోచన,రమాదేవి పాల్గొన్నారు.




### అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి...
# హుండీ ఆదాయం రూ.76265 లు

**చౌడేపల్లి మార్చి 21 సూర్య న్యూస్ :** మండలం లోని అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి వారి ఆలయం నందు శుక్ర వారం జరిగిన హుండీ లెక్కింపులో తొంబై రోజులకు గాను డెబ్బై అరువేల రెండు వందల అరవై ఐదు రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కమలాకర్ పేర్కొన్నారు.ఈ హుండి లెక్కింపు లో కుప్పం ఈ ఓ వై. వి.,చలపతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి మార్చి21 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు.ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రా లతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్మనిర్వాహణాధికారి,ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు ఉచిత అన్నదానం కోసం కూరగాయలను పలమనేరు కు చెందిన నవీన్ కుమార్ అతని మిత్రబృదం దేవస్థానం ఆద్వర్యం లో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.





# పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

**జగ్గయ్యపేట మార్చి 21సూర్య న్యూస్** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మెన్ కర్లపాటి కృష్ణమూర్తి పుణ్యతిధి సందర్భంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరుపేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ఆరు వేల రూపాయల విలువైన సామాగ్రిని అందచేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది రాజశేఖర్, లక్ష్మీ తిరుపతమ్మ , ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయాలి

### నేడు హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు మార్చి 21 సూర్య న్యూస్:** ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ ముద్రించాలని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోటి మందికి పైగా ఉన్నారని, నేడు రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలతో, చాలీ,చాలని జీతాలతో వీరంతా సతమతమవుతు న్నారన్నారు. 2021 లో ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాల జీవోలను ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారని, కనీస వేతనాల సలహా మండలి లో గల ప్రభుత్వము, యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం కనీస వేతనాల జీవోలను ఫైనల్ చేశారు. కానీ అట్టి జీవోలను ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. 2021 జూన్ లో విడుదల చేసిన జీవోలను నేటికీ గెజిట్ ముద్రించకపోవడం దుర్మార్గం అన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొందూ దొందే అన్న చందంగా పరిస్థితి ఉందన్నారు. 2021 లో విడుదల చేసిన 5 జీవోలలో జీవో నెంబర్ 21 సెక్యూరిటీ సర్వీసెస్, జీవో నెంబర్ 22 రోడ్, బిల్డింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 23 స్టోర్ బ్రేకింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 24 కన్స్ట్రక్షన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ వర్కర్స్, జీవో నెంబర్ 25 ప్రైవేట్ మోటార్ వర్కర్ ఇట్టి అయిదు జీవోలలో కనీస బేసిక్ వేతనం రూ.18 వేల 19 రూపాయలుగా నిర్ధారించారన్నారు. ఆనాటి నుండి వీడిఏ పాయింట్లు కలుపుకుంటే నేడు అది రూ.22 వేలు అవుతుందన్నారు. ఈ జీవోలను గెజిట్ చేస్తే వీటి ప్రాతిపదికగా మిగతా జీవోలను కూడా సవరిస్తే కార్మిక వర్గానికి ఒక మంచి ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా జీవోలను సవరించకుండా కాలం గడపడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని కార్మిక సంఘాల తరపున ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెట్టిందన్నారు. అందుకే గత ప్రభుత్వాన్ని కార్మిక వర్గం ఇంటికి పంపిందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించి తక్షణమే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో అన్ని రంగాల కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మాజీ సింగరేణియుల మెడికల్ కార్డు

# గడువు పొడిగింపు

**మణుగూరు మార్చి 21 సూర్య న్యూస్:** సింగరేణి సంస్థలో పని చేసి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన మణుగూరు ఏరియా మాజీ ఉద్యోగులకు, వారి భార్యలకు



కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు పొందేందుకు మెడికల్ కార్డు గడువు పెంచినట్లు అధికార ప్రతినిధి ఎస్ రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి యాజమాన్యం సిపిఆర్ఎమ్ఎస్ – ఎన్ఈ మెడికల్ కార్డు సౌకర్యం కొరకు దరఖాస్తు చేసుకొనుటకు మరోసారి సర్కులర్ ను జారీచేసి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గంరామచందర్ తెలియజేశారన్నారు. సర్క్యులర్ ప్రకారం ఇంతవరకు మెడికల్ కార్డుపొందని / రిటైర్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు రూ 60 వేలు కంట్రిబ్యూషన్ తో ఈపథకం లో చేరవచ్చునన్నారు. ఇప్పటివరకు ఏదైనా కారణాల వలన ధరఖాస్తు చేసుకొని అర్హత గల మాజీఉద్యోగులు మెడికల్ కార్డు పొందుటకు సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కలిపించిందని ఈ సదవకాశాన్ని ఈ నెల 31లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మణుగూరు ఏరియాలో పని చేసిన మాజీ ఉద్యోగులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆరోగ్య భద్రత కొరకు వెంటనే దరఖాస్తు చేసుకొని మెడికల్ కార్డ్ పొందాలని, అలాగే సంబందిత పూర్తి వివరాల కొరకు ఆయా గనులు/ డిపార్ట్మెంట్లు, సంక్షేమ అధికారి కార్యలయం, జిఎం కార్యలయంలోని పర్సనల్ విభాగంలోని ఏటిబి సెల్ నందు సంప్రదించాలని ఎస్ రమేష్ తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా మారుస్తాం

**ఎంపీడీవో నరేంద్ర కుమార్**

**గోరంట్ల మార్చి 21 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం



గోరంట్ల పట్టణ కేంద్రంలో ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీ గా మార్చే దిశగా పలు షాపులు దుకాణాల వద్ద ఎంపీడీవో నరేంద్ర కుమార్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్లాస్టిక్ ను వాడకూడదని అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసు ప్లేటు మరియు కవర్లను ప్రొహిబిషన్ చెయ్యడం జరిగిందని అందులో భాగంగా హొటల్స్ వారిని కిరాణా షాపులు హొలెస్సేల్ అంగళ్లను చిన్నచిన్న వీధి వ్యాపారులను మరియు టీ స్టాల్ అంగళ్లను మరియు కిరాణా షాప్ చికెన్ షాప్ ల మీద టార్గెట్ చేస్తూ ప్రతి షాపు దగ్గరికి వెళ్లి సోమవారం నుంచి మేము స్పెషల్ డ్రైవ్ చేపట్టబోతున్నట్టు. ఇందులో భాగంగా కచ్చితంగా హొటల్స్ వారైతే ప్లాస్టిక్ ఎటువంటి పరిస్థితులను వాడకూడదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ప్రతి షాపుకు 5000 రూపాయలు మొదటి జరిమానాగ రెండవ జరిమానగా 10,000 రూపాయలను విధించడం జరుగుతుంది అని అందరికీ తెలియజేయడం జరిగినది. అలాగే వారం రోజులపాటు సచివాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో ఈ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించబోతున్నాము అని తెలిపారు. దయవుంచి గ్రామపంచాయతీ ప్రజలు అందరూ ప్లాస్టిక్ రహిత పంచాయతీగా మార్చడానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవో పీ ఆర్ డి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్ సతీమణి కన్నుమూత

**ప్రగాడ సంతాపం తెలిపిన సియం, డిప్యూటీ సియం, మంత్రులు, రాజకీయ ప్రముఖులు**

**అమరావతి మార్చి 21 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్(69) శుక్రవారం ఉదయం




హైదరాబాదులో కన్నుమూశారు. షహనాజ్ మృతి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రివర్గ సహచరులు మంత్రి ఫరూఖ్ కు ఫోన్ చేసి పరామర్శించారు. మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రి ఫరూక్ తో ఫోన్లో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వెల్లడించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అజాతశత్రువుగా రాజకీయరంగంలో ఉన్న ఎన్ఎండి ఫరూక్ కుటుంబ బాధ్యతలు అన్నింటిని ఆయన సతీమణి చూసుకున్నారు. నంద్యాలలో స్థానికంగా ఉంటూనే ప్రతి ఒక్కరినీ ఆప్యాయతలతో పలకరించే వ్యక్తిగా ఫరూక్ సతీమణి సెహనాజ్ అందరి మనసులో చిరస్థాయిగా నిలిచారు. గత రెండు సంవత్సరాలుగా ఆమె శ్వాసకోశ ఇబ్బందులకు చికిత్స పొందుతున్నారు. మంత్రి ఫరూక్ సతీమణి ఎన్ఎండి షహనాజ్ పవిత్ర రంజాన్ మాసంలో శుభప్రదమైన శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ పవిత్ర రోజున దహన సంస్కారాలు చేయాలని పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాదులో నాంపల్లి లోని హాజ్ హౌస్ మసీదులో అంతిమ ప్రార్థనలు రాత్రి 8.00 గంటలకు నిర్వహించి, తదనంతరం తద్ఫాయిన్ (ఖననం) డెక్కన్ కాలేజ్ ఎదురుగా ఆగాపుర పాన్ మండి ఖబరిస్తాన్ నందు జరగనున్నాయి.

**చివరి కోరిక మేరకు:–** ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ చివరి కోరిక మేరకు అంత్యక్రియల స్థలం ఆగాపుర పాన్ మ%శీ%డి కబరిస్తాన్ లో నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యులు నిర్ణయించారు. సెహనాజ్ తల్లిదండ్రుల తద్ఫాయిన్ (ఖననం) కూడా ఆగాపుర లో జరిగినందున, తన మరణానంతరం తన అంత్యక్రియలను అక్కడే జరపాలని షెహనాజ్ ముందే తెలిపినందున, ఆమె కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆగాపురలో సెహనాజ్ పార్టీవ దేహానికి ఖననం చేశారు.

## విజయవాడ హజ్ ఎంబార్కేషన్ తొలగింపు దుర్మార్గం

**వెంటనే పునరుద్ధరించాలి అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్**

**గుంతకల్లు మార్చి 21 సూర్య న్యూస్ :** విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే ఎంబార్కేషన్ పాయింట్ను తొలగించడం దుర్మార్గమని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఎన్డీయే ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని ఆరోపించారు. విమానయాన శాఖ మంత్రి మన రాష్ట్రానికి చెందిన వారే అయినప్పటికీ ముస్లింలకు అన్యాయం జరిగిందన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని విజయవాడ నుంచి హజ్ యాత్ర కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం సామాజిక వర్గం పై అన్ని వైపుల నుండి దాడులు ఆంక్షలు ప్రతిబంధకాలు ముస్లిం సమాజం ఉవ్వెత్తున ఉద్యమించే సమయం ఆసన్న మైందని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అన్నారు.

# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 21సూర్య న్యూస్ :** తీవ్ర వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. వడదెబ్బ లక్షణాలు తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి. తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగవలెను. ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును. వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడువవలెను. ఐస్ వాటర్ బట్టను నుంచి శరీరం అంతా తుడువవలెను. శరీర ఉష్ణోగ్రత 101 – డిగ్రీస్ కంటే లోపు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి మరియు ఫ్యాన్ కింద ఉంచాలి. వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను. మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని



నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు త్రాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న డాక్టరు గారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును. ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు. వేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు. వడదెబకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు. దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు. మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదు. ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్ధములు మరియు తేనె తీసుకొన కూడదు. శీతలపానీయములు మరియు మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

## రాయితీపై వ్యవసాయ యంత్రాలు పొందాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు**

**మణుగూరు మార్చి 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కమలాపురం, చిన్న రాయిగూడెం గ్రామాల్లో మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం



లక్ష్మణరావు రైతులకు నీటి కుంటలు తవ్వి నీటి సంరక్షణ చెయ్యాలని, మునగ పంట సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలని వ్యవసాయ యాంత్రీకరణ (ఎస్ఎమ్ఏఎమ్) పథకం ద్వారా రాయితీ పై వ్యవసాయ యంత్రాలు పొందాలని రైతులకు అవగాహన కల్పించారు. యాంత్రిక పథకంలో మహిళ రైతులకి ప్రాధాన్యత ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన రైతులందరూ ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు మడకం సీతారాములు, మునిగెల భిక్షం,శ్యామల రామచంద్రు, తెల్లం ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**గూడూరు మార్చి 21సూర్య న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం,





మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీ తలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్త దాస్ జీ చేసిన ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ఆగమ పండితులు అగ్రహారం రాఘవేంద్రా చార్యులు స్థానిక మహిళలతో గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ భోజన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి , గ్రామ సర్పంచ్ యం.భాగ్యమ్మ, యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమేశ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్నకేశవులు, తిమ్మప్ప, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మెడికల్ షాపులు,

# ఏజెన్సీలపై దాడులు..!

**ఆపరేషన్ గరుడలో భాగంగా కృష్ణా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మెరుపు దాడులు..?**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 21సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి






కృష్ణ జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. ఈగల్ అధికారుల బృందం జిల్లాలోని పలుచోట్ల మెడికల్ ఏజెన్సీలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. జిల్లాలో కొన్ని చోట్ల డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా దాడులు చేస్తున్నామని ఈగల బృందాలు తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవి కృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

## బందరు అభివృద్ధిలో ప్రజలందరూ...

# భాగస్వామ్యం కావాలి : మంత్రి కొల్లు రవీంద్ర

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం మార్చి 21సూర్య న్యూస్:** బందరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందించాలని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. బందరు స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం నగర పరిధిలోని పాత రైల్వే స్టేషన్ నుంచి బందరుకోటకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర,





ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఇతర కూటమి నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మచిలీపట్నం పోర్టు రోడ్డుకు ఎంతో ప్రత్యేకత ఉందని, గతంలో పోర్టుకు వెళ్లేందుకు ఈ రహదారిని ప్రధానంగా ఉపయోగించడం వల్ల పోర్టు రోడ్డుగా ప్రసిద్ధి చెందిందని నాటి సంగతులను మంత్రి గుర్తు చేశారు. తర్వాతి క్రమంలో రహదారి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్వచ్ఛ బందరు కార్యక్రమంతో మొత్తం శుభ్రం చేశామన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డును మరింత సుందరీకరణగా తీర్చిదిద్దే క్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చేందుకు నేటి కార్యక్రమంతో శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం, కూటమి నాయకుల సహకారంతో నగరం మొత్తాన్ని ఇదే రీతిలో పచ్చదనంగా మార్చేందుకు, రహదారులను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా నగరంలో రహదారులకిరువైపులా ఉన్న ఆక్రమణలను ఇప్పటికే తొలగిస్తూ వస్తున్నామని, అయితే చేస్తున్న ఈ పనిని అతి తక్కువ మంది వ్యతిరేకిస్తున్నప్పటికీ అధిక మొత్తంలో ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, తమ సలహాలు, సూచనలతో బందరు అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. విజన్ 2047, పీ4 కార్యక్రమాలు పేదరికం లేని సమాజ నిర్మాణం, పరిశుభ్రత, సుందరీకరణ, పట్టణ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలన్నారు. నగరంలోని రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలకు ముప్పుగా మారిందని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో 15 ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడకు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ముడా ఏరియాని సి ఆర్ డి ఏ రాజధాని పరిధిలోకి తీసుకువచ్చే విధంగా జిల్లాలోని ముఖ్య నాయకులతో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థిస్తామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత రెండూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలని, ఆ స్ఫూర్తితో మచిలీపట్నం నగరాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారన్నారని, వారి సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, తలారి సోమశేఖర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు

సూర్య
శనివారం 22 మార్చి, 2025

## ప్రజా సమస్యలు సత్వరమే.. పరిష్కారించాలి: సిపిఎం

**చింతలపూడి మార్చి 21 సూర్య న్యూస్** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుపై ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రజా చైతన్య యాత్రల ద్వారా ప్రజల వద్ద నుండి సేకరించి ప్రభుత్వానికి అర్జీల ద్వారా విన్నవించాలని పిలుపు లో భాగంగా చింతలపూడి సిపిఎం పార్టీ మండల కమిటీ సేకరించిన టువంటి ప్రజా సమస్యలను ఈరోజు రెవిన్యూ మండల కార్యాలయం ముందు చాలా కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేసి మండల తహసిల్దార్ ప్రమద్వరకు సేకరించినటువంటి ప్రజా సమస్యలను వినతుల రూపంలో ప్రభుత్వానికి తెలియజేయాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పి. పాండురంగారావు మాట్లాడుతూ చింతలపూడి మండలానికే కాకుండా చుట్టుప్రక్కల ఐదు మండలాలకు ఉపయోగపడే నూరు పడకల ఆసుపత్రి నిర్మాణం సత్వరమే పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తేవాలని, గత ప్రభుత్వ హయాంలో పూర్తి చేయక వ్యర్ధంగా పడియున్న కాలనీల నిర్మాణం ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి లబ్ధిదారులకు వెంటనే అందించాలని, చింతలపూడి ఎత్తిపోతల భూ నిర్వాసిత రైతులకు 40 లక్షల రూపాయల నష్టపరిహారం అందేటట్లు తిరిగి అవార్డు ఇవ్వాలని, అట్టహసంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన గుంతల పూడ్చివేత కార్యక్రమం సగంలో ఆగిపోయాయని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పట్టణ నాయకులు ఎస్.సూర్యకుమార్ మాట్లాడుతూ పెద్దల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లో లబ్ధిదారులకు చాలామందికి డబ్బులు బ్యాంకులలో పడటం లేదని లబ్ధిదారులు వాపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు రామశెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ ప్రజా చైతన్య యాత్రలో వచ్చినటువంటి సమస్యలు మండల తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం రూపంలో పంపుట జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవ గురు సత్యనారాయణ, ఎం.వర లక్ష్మీదేవి, ఆర్.ధర్మారావు, కే. అనురాధ,వాసు, గోపలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## మహానంది దేవస్థానం కాలనీలో నీటి సమస్యను పరిష్కరించండి

**దేవస్థానం కాలనీలో నీళ్లు రాకుండా డమ్మీ కొట్టిన వైనం**





**మహానంది మార్చి 21 సూర్య న్యూస్** మహానంది దేవస్థానం కాలనీలో మంచినీళ్ల పైపులైను డ్రైనేజీలో ఉండడం వలన తాగడానికి కూడా మురికినీరుగా వస్తుందని దేవస్థానం కాలనీవాసులు తెలిపారు.గత 20 రోజుల నుంచి త్రాగునీరు రాలేదని దేవస్థానం కాలనీవాసులు తెలిపారు. ఫైపుకు మరమ్మత్తులు చేపించకపోవడంతో కొత్త పైప్ లైన్ వేస్తామని అధికారులు తెలిపి న వైనం 20 రోజుల నుంచి త్రాగునీరు రాక దేవస్థానం కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు.అధికారులు స్పందించి కొత్త లైన్ వేసేంతవరకైనా గానీ డమ్మి తీసేసి నీళ్లు వచ్చే విధంగా చేయాలని దేవస్థానం కాలనీవాసులు వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలో ఉన్న పైప్లైన్ కు డమ్మీ కొట్టమని అధికారులు తెలిపారని వారి క్రింద స్థాయి అధికారులు తెలిపారు.

## రైతుల భూములపై దళారులు పెత్తనం ఏంటి

**ఏపీ రైతు సంఘం రాయదుర్గం తాలుక ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి**



**రాయదుర్గం మార్చి 21 సూర్య న్యూస్** రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందాల్లో రైతులకు భద్రత కల్పించే చర్యలు లేవు గ్రామసభలు నిర్వహించలేదు.సంవత్సరం లీజుకు ప్రతి ఎకరానికి వారు చెప్పిందే ధర హీరేహాల్ మండలంలోని గొడిశెలపల్లి, కదలూరు ఈ రెండు గ్రామాలలో రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో 2వేల ఎకరాలను ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఇందుకు సంబంధించిన ఒప్పందాల్లో రైతులకు భద్రత లేకపోగా నష్టం చేకూర్చేలా రైతులపై భారం మోపేలా ఉన్నాయి రైతుల దగ్గర 30సంవత్సరాలు అగ్రిమెంట్ చేస్తున్నారని, అగ్రిమెంట్లో చాలా లోపాలు ఉన్నాయి అయిన కూడా ఆ రెన్యూవబుల్ ఎనర్జీని అదనుగా చేసుకుని గొడిశెలపల్లి, కాదలూరు లోని కొందరు దళారులు రైతులకు డబ్బు ఆశచూపించి ఎకరానికి రూ. 5లక్షల 50వేలు తీసుకుని అందులో పర్సంటేజ్ మాట్లాడుకుని రైతుల నుంచి దళారులు ఆ భూమిని కొని మళ్లీ సోలార్ ఎనర్జీ వారికి 30సంవత్సరాలు లీజుకు ఇస్తున్నారన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందంలో భాగంగా రైతుల నుంచి తీసుకున్న భూములను బ్యాంకుల్లో తనక పెట్టి రుణం తీసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు ఒకవేళ రైతుల భూములపై తీసుకున్న రుణాలను ఎగ్గిడితే ఆ నష్టాన్ని రైతులు భరించాల్సి వస్తుందన్నారు. కౌలు చేస్తున్న రైతులకు కౌలు కార్డు ఇచ్చే క్రమంలో 11 నెలలకు మాత్రమే గడువు ఇస్తు భద్రత నిచ్చే ప్రభుత్వం. రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీల విషయంలో ఎందుకు ప్రజలకు భద్రతను ఇచ్చే ఆలోచనలు చేయడం లేదు.ఏకంగా 30సంవత్సరాలు ఇచ్చేందుకు అంగీకరించడం ఏమిటన్నారు. ఎకరానికి భూమిపై నెలకు రూ.5 లక్షలకు మించి సంపాదించుకునే కంపెనీలు రైతులకు మాత్రం ఏడాదికి ఎకరానికి రూ.30వేలు లీజు చెల్లిస్తాం అనడం సరైనది కాదన్నారు. రైతులకు ఎకరానికి నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు కావున దళారుల నుంచి రైతులను కాపాడి రైతులు కోరిన మొత్తానికి భూములను ఎనర్జీ కంపెనీల వారు తీసుకొని రైతుల నుంచి తీసుకున్న భూ యజమానికి అందులో ఉపాధి కల్పించాలని స్థానికంగా ఉండే వారికి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక గ్రామాల రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని రెన్యువబుల్ ఎనర్జీ కంపెనీ యాజమాన్యానికి అధికారులకు హెచ్చరిక చేస్తున్నాము.

## క్రమశిక్షణను నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**నంద్యాల మార్చి 21సూర్య న్యూస్:** క్రమశిక్షణను నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి. అని తొమ్మిదవ బెటాలియన్ కర్నూలు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబి ఫిలిప్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 9వ బెటాలియన్ కర్నూలు గర్ల్స్ కమాండింగ్ ఆఫీసర్ జోబీ ఫిలిప్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి బాయ్స్ గర్ల్స్ ఎన్సిసిలో ఎన్నో అంశాలను నేర్చుకోవచ్చునని అన్నారు. ఎన్సిసి క్రమశిక్షణను నాయకత్వ లక్షణాలను కష్టపడే మనస్తత్వాన్ని శారీరక మానసిక దృఢత్వాన్ని కలిగిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుంది అని అన్నారు.కర్తవ్యం ఐక్యత జ్ఞానం సాహస కృత్యాలు సమర్థ నాయకులను తయారు చేస్తుందని నైతిక విలువలను పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా దేశభక్తి సామాజిక బాధ్యతలు పై అవగాహన వస్తుంది అన్నారు. ఎన్ సి సి బి మరియు సి సర్టిఫికెట్లు ఉండడం వలన ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులకు అవకాశం ఉంటుందని ఇది విద్యార్థులు గ్రహించాలని అన్నారు. ఎన్సిసి క్యాంపులలో మ్యాప్ రీడింగ్,వెపన్ ట్రైనింగ్, డ్రిల్లు వంటి అంశాలు నేర్చుకుంటారని. ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు కూడా నేర్చుకుంటారని అన్నారు. సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్ లో పాలు పంచుకోవడం వలన ఐక్యత అనుకూల దృక్పథం కలుగుతుందన్నారు. విద్యార్థులు ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఎన్ని అవాంతరాలు ఎదురైనా అపజయాలు ఎదురైనా కిందపడిన లేచి మళ్లీ సాధించే దిశగా కష్టపడాలని అన్నారు. ఆత్మ విశ్వాసముతో ముందుకు వెళ్లాలని అప్పుడు విజయం మీ వెంటనే ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో యన్ సి సి బాయ్స్ మరియు గర్ల్స్ కు ప్రత్యేక విభాగాలు ఉన్నాయని అన్నారు. యన్ సి సి లో యువత అభివృద్ధి ఉద్యమం, దేశ నిర్మాణానికి అపారమైన సామర్థ్యాన్ని,అంకితభావం,నిబద్ధత వారి సర్వతో ముఖాభివృద్ధికి ఎన్నో అవకాశాలను యన్ సీసీ కలిగిస్తుందని దాని ద్వారా విద్యార్థులు సమర్థవంతమైన నాయకులుగా తయారవుతారని ఉన్నతమైన పౌరులుగా మారుతారని విరివిగా సామాజిక సేవలలో పాల్గొనడం సాహసకృత్యాలపై శిక్షణ ఇవ్వడం వలన విస్తృత శ్రేణి కార్యకలాపాలలో వారికి అవగాహన కలిగించి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.క్రమశిక్షణ నేర్చుకోవచ్చునని నేటి విద్యార్థులకు ఇది ఎంతో అవసరమని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తులో యన్ సి సి కర్నూల్ విభాగం వారికి ఏ అవసరం సహాయ సహకారాలు కావాలన్నా తమ కళాశాల ముందు ఉంటుందని యన్ సి సి క్యాంపులు కూడా సెలవులలో నిర్వహించుకోవచ్చునని అందుకు కావలసిన సౌకర్యాలు తమ కళాశాల కల్పిస్తుందని అన్నారు. యన్ సి సి లో చేరడం వలన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అనేకమైన అవకాశాలు ఉంటాయని సాధారణ విద్యార్థుల కంటే యన్ సి సి క్యాడట్స్ అన్ని విషయాలలో ముందుంటారని ఇది సంతోషించదగ్గ అంశమని ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఈ కార్యక్రమం జరిగిన తమ కళాశాల క్యాడేట్స్ పాల్గొంటున్నారని ఇది సంతోషించదగ్గ విషయమని అన్నారు.కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యన్ సి సి లో చేరటం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చునని అన్నారు ముఖ్యంగా కెరియర్ డెవలప్మెంట్ అవుతుందని అన్నారు. స్వచ్ఛంద ప్రాతిపదికన యన్ సి సి లో మీరు చేరుతారని మరి అలాంటప్పుడు మీకు తెలియకుండానే ఎన్నో మంచి విషయాలను నేర్చుకుంటారని అన్నారు. యన్ సి సి లో చేరడం అదృష్టమని. కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవచ్చునని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా యన్ సి సి నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా యన్ సి సి యూనిఫాంలో స్మార్ట్ గా కనిపిస్తారని అన్నారు. తదనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథి జోబి ఫిలిప్స్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా మెమెంటో శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్సిసి 9వ బెటాలియన్ స్టాఫ్ సుబేదార్ రవీంద్ర సింగ్, సుబేదార్ దీప్తిసింగ్, హవల్దార్ సి ఆర్ బి రెడ్డి హవల్దార్ షబీమ్ కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కేర్ టేకర్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గ డాక్టర్ లలితా సరస్వతి లెఫ్టినెంట్ కమల్ ఖాన్ కళాశాల అధ్యాపకులు యన్ సి సి క్యాడేట్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





## ఉపాధిలో పది వారాల పెండింగ్ బిల్లులకు నిరసనగా కూలీల బిక్షాటన

**ఉపాధి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్**


**దేవనకొండ మార్చి 21సూర్య న్యూస్ :** ఎర్రటి ఎండలో కష్టం చేసిన పనికి కూలీలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పది వారాల పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కూలీలు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు .స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి భిక్షాటన ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించారు.వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ,సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బజారి, పరమేష్ లు మాట్లాడుతూ పది వారాలుగా చేసిన పనికి కష్టానికి వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలని ఎలా కుటుంబాలని బ్రతికించుకోవాలని వారు పేర్కొన్నారు.పది వారాలంటే దాదాపుగా రెండున్నర నెలల నుండి మూడు నెలలని ఇంతకాలం చేసిన పనికి కూలీలు ఇవ్వకుంటే ఎలా ఎలా అని వారు ప్రశ్నించారు ఉపాధి హామీ పట్ల పేదల పట్ల ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని ఒకవైపు వలసలు వెళ్ళొద్దని బూటకపు ప్రచారం నిర్వహిస్తూ మరోవైపు ఉపాధి హామీ పనులు ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు గతంలో లక్ష కోట్లకు పైగా ఉన్న బడ్జెట్ ప్రస్తుతం 80 వేల కోట్లకు వచ్చిందని అనేక షరతులు, కోతలతో రాజకీయల నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు వ్యవసాయక దేశమైన భారతదేశంలో కేవలం నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయ పనులు ఉంటాయని తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతుంటారని వలసలు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాల అవసరాల కోసం పనులు కల్పించే ఉద్దేశంతో పెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర ను ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు గతంలో వేసవి అలవెన్సు తాగునీరు, రవాణా అలవెన్స్ ఇచ్చేవారని టెంట్ల సౌకర్యం కల్పించే వారిని అన్ని మౌలిక వసతులను ప్రభుత్వాలు దుర్మార్గంగా తొలగించాలని వారు పేర్కొన్నారు ప్రభుత్వం మేము పేదలవైపు అని నిరూపించుకోవాలంటే పెండింగ్ బిల్లు చెల్లించాలని 150 రోజుల పని 600 రూపాయల వేతనం పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు భూమిలేని కూలీలకు భూమి ఇంటి వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాముడు, వీరేంద్ర, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజాసంఘాల నాయకులు సుధాకర్, రవీంద్ర రామాంజనేయులు, మహేష్ రంగడు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి ఈసీ పెంచలయ్య పై చర్యలు తీసుకోవాలి...


**వ్యవసాయ కార్మిక సంఘం మరియు తెర్నేకల్ గ్రామస్తులు**

**దేవనకొండ మార్చి 21సూర్య న్యూస్ :** మండల ఉపాధి హామీ పథకం ఈసీ పెంచలయ్య కూలీలకు పని కల్పించకుండా, పనిచేసిన కూలీలపై దురుసుగా ప్రవర్తిస్తూ ఉద్దేశపూర్వకంగా వేతనాలు తక్కువ వేస్తున్న ఈసీ పెంచలపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబాషా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయం నందు స్థానిక ఏవో కు అదే విధంగా ఉపాధి హామీ పథకం ఏపీఓకు వారు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసీ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించ వలసింది పోయి రెండు వారాల మూడు వారాలైనా కూలీలు పని అడిగిన కల్పించడం లేదని మాస్టర్లు అడిగినా ఇవ్వడం లేదని వారం రోజులు పని చేస్తే రెండు రోజులకు హాజరు వేస్తూ కూలీల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఉచితంగా డబ్బులు తింటూ సోమరిపోతుల్లా ఉంటున్నారని దుర్భాషలాడుతూ కూలీల పట్ల తీవ్ర అసహనంతో మాట్లాడుతుంటాడని పని అడిగితే నేను చెప్తాను నేను చెప్పినప్పుడు పనికిరాని పేర్కొంటాడని ఈ వారంలో పనిచేస్తే రెండు వారాల తర్వాత కొలతలకు వచ్చి కొలతలు పట్టే సందర్భంగా కూలీలతోనూ సూటిపోటి మాటలంటూ మీకు పని చేతకాదు పని చేయరు ఫ్రీగా డబ్బులు తీసుకుంటున్నారని కూలీల పట్ల వివక్షతతో మాట్లాడుతు కించపరుస్తున్నారని పేర్కొన్నారు. పథకంలో అవినీతి జరిగిన దుర్వినియోగం జరిగిన పై అధికారుల దృష్టికి తీసుకుపోయి దాని సరిచేసే ప్రయత్నం చేయాలి లేకపోతే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలి అంతేకానీ ఈ విధంగా కూలీల పై ఇష్టను సారంగా మాట్లాడడం సరికాదని కూలీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఈసి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈసీ కూలీలకు పని కల్పించడం పూర్తిగా వికలమవుతున్నారని పేర్కొన్నారు మండలంలో తేర్నేకల్ గ్రామంలో ఎక్కువ కూలీలు పనికొస్తారని అట్లాంటి గ్రామంలో రెండు వారాలుగా పూర్తిగా పని కుంటూ పడిందని దానికి పూర్తి బాధ్యత ఈసీనేని వారు పేర్కొన్నారు ఈ సి పై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశు, బజారి, దొడ్డప్ప, సుధాకర్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రీయ ఎరువులపై అవగాహన సదస్సు

**సి.బెళగల్ మార్చి 21 సూర్య న్యూస్ :** మండలంలోని చింతమానుపల్లె గ్రామంలో వినూత్న అగ్రిటెక్ వారు సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే కిరణ్ కుమార్ రైతు అవగాహన సదస్సును ఏర్పాటుచేసి సేంద్రియ ఎరువుల గురించి మాట్లాడుతూ పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి.రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి.ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు,జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా “యోధ సేంద్రియ ఎరువులు,యోధ సిఎంఎస్ జీవన్ గోల్డ్,రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్,గ్రో హై లిక్విడ్,డెల్టా ప్రో,తులిప్, యువరాజ్,డైనమైట్,జనని, ట్రిగర్ II, టర్బో II, కేజీఎఫ్6, రోషిని, ఉజ్వల్ II, త్రిసూల్, ధర్మవీర్ ,రత్నా,పృధ్వీరాజ్, తిరంగా,నైట్స్, త్రిలోక్,ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్,అవనీ గోల్డ్,అవనీ జింక్ ప్లస్ (జి33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కేఎంఎస్–22.18.20),అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) ,అవనీ సీ గోల్డ్ (లిక్విడ్),అగ్ని,విభా ప్లస్, వాల్ట్,ధన్వి ,వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. “వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి.” సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగాహన సదస్సు “ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు ఎఎస్ఎం లింగన్న, ఎఫ్ఎ నాగేష్,గిడ్డయ్య, కె.కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేస్తానన్న సర్పంచ్ ఎక్కడ..?

**నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంక్**

**బాగు చేసే మానవుడే లేడా కాలనీవాసులు ఆవేదన**



**పెద్ద కడుబూర్ మార్చి 21 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని మాల కాలనీలో ఎన్నో రోజులుగా నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకు తలెత్తిన సమస్య పై అధికారులు గ్రామ రోడ్డు పక్కనే ఉన్న కన్నెత్తి చూడరని గత నెలరోజులు పై కావస్తున్న నీటి కష్టాలు మొదలయ్యాయని కాలానివాసులు ఆవేదన వ్యక్తిత్వం చేశారు .గత కొద్ది రోజుల నుంచి నీరు లేక నానా అవస్థలు పడుతుంటే గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ కి నీటి సమస్య గురించి చేరవేసిన ప్రయోజనం శూన్యం అలాగే ఎన్నిసార్లు రిపేరు వచ్చిన కాలనీవాసుల సొంత డబ్బుతో సమస్యను తీర్చుకునేవారు. పదేపదే అదే సమస్య మొదలవడంతో ఏం చేయలేకపోతున్నారు. అలాగే తాగునీరు ఎలాగో లేదు. బోరు నీళ్లకూడా అంతంత మాత్రమే అని కాలనీలో పశువులు మరియు వాడుకోవడానికి అదే బోరు పై ఆధారపడ్డ వైనం వాడు కొనే నీళ్ల కోసం దాదాపు 150 మీటర్ల దాకా వెళ్లవలసిన పరిస్థితి ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని బాగు చేయాలని కాలనీ వాసులు అన్నారు.

## హైకోర్టు ఆదేశాలు ప్రకారం ఓ. కొత్తపల్లి, రైతులకు, కబ్జా చేసిన దారిని ఇప్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో

# ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా

**రైల్వే కోడూరు మార్చి 21 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఓబనపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో రాజకీయ కారణాలతో అగ్రవర్ణ భూస్వామి. బీమా రవి ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగి, సెక్రటేరియట్ డైరెక్టర్, వారి కుటుంబ సభ్యులు ఉన్నదారిని ఆక్రమించి, ఇనుప కంచి వేసిన దాన్ని, తొలగించి, దారి చూపాలని, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, అమలు చేయాలని శుక్రవారం కోడూరు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,2016లో ఎన్నో ఏళ్లగా ఉన్న దారి మూసివేసారని, అప్పటి ఎమ్మార్వో చెన్నా రాయుడు, సర్వేరు, త్యాగరాజు, సర్వే చేసి, దారి ఉందని, వారికి నోటీసులువుగా, హైకోర్టు ద్వారా స్టే తెచ్చారని, ఎనిమిది సంవత్సరాల తర్వాత, ప్రస్తుతం హైకోర్టు ఆర్డర్ 39592 ప్రకారం జనవరి 10, 2025 సంవత్సరంలో స్టే రద్దుచేసి, నాలుగు వారాల్లోగా దారి చూపమని, తాసిల్దారు, రెవెన్యూ అధికారులకు ఆదేశించారన్నారు. కానీ రెవెన్యూ అధికారులు కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. కొలతలు వేయడానికి ఈనెల ఏడో తేదీ, సర్వేర్ నోటీసు ఇవ్వాల్సి ఉండగా తాసిల్దారు పేరుతో బాధితులకు, ఇచ్చారని, ఆరోజు సర్వే చేయకుండా, బాధితులను పిలవకుండా,పొలం వద్దకు వచ్చి చూసి ఫోటోతీసుకొని, వెళ్లిపోయారన్నారు. మండల సర్వేరు, సర్వే చేయకుండానే, తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారని, అక్కడ సర్వే చేసినట్లు, బాధితులు సంతకాల పెట్టమని, ఒత్తిడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ ఎస్ ఆర్ ప్రకారం, 130 సర్వే నెంబర్లు, రాస్తా ఉందన్నారు. 116 సర్వే నెంబర్ నుండి 137 సర్వే నెంబర్ వరకు, 20 లింకులు బండి బాట ఉందన్నారు.ఇంత స్పష్టంగా ఉన్నా, రెవెన్యూ అధికారులు, భూస్వాములతో కుమ్మక్కై, పేద రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. అనేక సంవత్సరాలుగా, 10కుటుంబాలపైగా పంటలు పెట్టుకోలేక, బీడు భూములుగా ఉంచుకొని ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రజల ప్రయోజనం కోసం ఉండే రస్తాల క్రమించుకొని అనుభవిస్తుంటే రెవెన్యూఅధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు. ఇదే ప్రాంతంలో కోర్టులో కేసు నడుస్తుండగానే, గత ఎమ్మార్వో కోర్టుకి ఇచ్చిన రిపోర్టులో 131, 132 సర్వే నెంబరు ప్రభుత్వ భూమి ఉంది.ఈ మధ్యకాలంలో, అర్హత లేని, భూస్వాములకు, అక్రంగా ఆన్లైన్ చేశారన్నారు, దీనిపైన విచారం జరపాలని, ఆన్లైన్ చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని, వాటిని తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. సర్వే ల్యాండ్ ఆక్ట్ 1923 ప్రకారం దారి చూపించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని, పేద రైతులకి న్యాయం చేయాలని కోరారు. వారికి న్యాయం జరిగే వరకూ సిపిఎం అండగా ఉంటుందని, త్వరగా న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్వో, సూపర్డెంట్, ఆఫీసులో లేని కారణంగా, సీనియర్ అసిస్టెంట్, మల్లికార్జున రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు, సుభాన్ భాష, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, నాయకులు, లక్కిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్, ఓబిలి పెంచలయ్య, సిపిఎం నాయకులు, బొజ్జ శివయ్య, సిఐటియు, మండల సహాయ కార్యదర్శి, నగిరిపాటి ఆనంద్, సిఐటియు, ఓబులవారిపల్లి మండలం, కార్యదర్శి, నాగిపోగు, పెంచలయ్య, కేశవులు, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు, రమణయ్య, నారాయణ, గురవయ్య, చలపతి, శ్రీను, చిన్న నాగమ్మ, నూర్జహాన్, చెంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో ఆరటి పంటపై జిల్లా స్థాయి

# రైతు సదస్సు కార్యక్రమం

**డోన్ మర్చి 21 సూర్య న్యూస్** పట్టణంలోని షాదీ ఖానా నందు జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు అధ్యక్షతన డోన్ మండలంలోని అరటి పంటపై జిల్లా స్థాయి రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డోన్ మండలంలోని రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశంలోనే అరటి ఉత్పత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో విస్తీర్ణంలో మూడో స్థానంలో ఉందని సూక్ష్మ లోపాలు తలెత్తకుండా మూడు నెలల వయసు నుండి పిచికారి చేస్తుండాలని సిగాటోక మచ్చల వల్ల మరియు పొటాష్ అధికంగా వాడటం వలన అరటిపండు లేత వయసులోనే పసుపు రంగులోకి మారుతుందని దీనివల్ల ఎగుమతులు చేయటానికి ఇబ్బంది కలుగుతుందని ఈ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రాపి కోనజోల్"వన్ ఒక మిల్లీలీటర్ చొప్పున పిధికారి చేసుకోవాలని ఎరువులని సిఫార్సు చేసిన మోతాదులోని వాడుకొని అరటి గెలలకు కవర్లు తప్పక తొలగాలని మగ పుష్పాలను చివరి రెండు వస్త్రాలని తొలగించడం తప్పక చేపట్టాలని పలు రకాల సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అరటి పరిశోధన స్థానం పులివెందుల ప్రిన్సిపాల్ సైంటిస్ట్ శివరామకృష్ణ,అరటి పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఏ.రేష్మ, నెటాఫిం కంపెనీ అగ్రానామిస్ట్ జే. రమణ రెడ్డి,డోన్ ఉద్యాన శాఖ అధికారిని కళ్యాణి,ఆత్మకూరు ఉద్యాన అధికారి కే.చందన,ఆవుకు ఉద్యాన అధికారి బి. రఘువరన్,విహెచ్ఎ లు,విఏఏలు రైతులు పాల్గొన్నారు.







# కావలి పట్టణంలో క్యాషినో కోడిపందాల, నిర్వహణ..!

## అడ్డుకున్న స్థానికులు..పలువురు కి గాయాలు

**నెల్లూరు మార్చి 21 సూర్య న్యూస్** ఆ నియోజకవర్గం ప్రశాంతతకి మారుపేరు.. అసాంఘీక కార్యకలాపాలు మచ్చుకైనా కనిపించేవి కావు. ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగే పోలీసులు చాలా యాక్టివ్ గా ఉండేవారు.కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది.పోలీసుల ఆధ్వర్యంలోనే కోడిపందేలు జరుగుతున్నాయన్నే ప్రచారం జరుగుతోంది. ఓ వైపు కోడిపందాలు, మరోవైపు డైమండ్ డబ్బా.. ఇంకో వైపు పేకాట ఇవన్నీ ఒకే చోట ఉంటే.జూదర్లకు పండగే కదా..? అందుకోసం ఇతర జిల్లాల నుంచి కూడా జూదర్లు వస్తారు..దీన్ని కావలి నియోజకవర్గ టీడీపీ నేతలు క్యాష్ చేసుకున్నారు. చెన్నాయపాలెం పంచాయతీ మజరా పాముగుంటపాలెం ఎస్సీకాలనీ సమీపంలో భారీ కోడి పందాల స్థావరానికి తెరలేపారు.క్యాసినో, కోడిపందేలు, డైమండ్ డబ్బా, గుండాట వంటివి ఒకే చోట ఏర్పాటు చేశారు.. అంతా సవ్యంగా జరిగి ఉంటే.. కోట్ల రూపాయలు చేతులు మారేవి.కానీ నిర్వాహకుల పంపకాల్లో తేడా వచ్చింది. నిర్వాహకుల్లో ఒకరు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అది అగి ఆగిపోయింది.జిల్లాలోని జూదర్లతో పాటు పక్క జిల్లాల నుంచి కూడా ఈ పేకాట, కోడి పందేలా శిభిరాలకు వచ్చారు.వెయ్యి రూపాయల ఎంట్రీ పీజు కట్టి లోపలికి వెళ్లారు. కోడి పందేల హక్కులు వేలం పాట కోట్లలో అమ్ముడుపోగా. అందులో నిర్వాహకులకు లక్షల్లో కమిషన్ వచ్చేలా ఒప్పందం జరిగిందని సమాచారం.మిగిలినవి లక్షల్లో వేలం జరిగాయట. ఇక గేమ్ స్టాట్ చేసే సమయంలో నిర్వాహకుల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం రావడంతో దాన్ని ఆపేశారు.అయితే పేకాట స్థావరానికి సంబంధించిన సమాచారం వైసీపీ నేతలు ఇచ్చారంటూ పామూరుపాలేనికి చెందిన సాయి, వెంకమ్మ, రాములమ్మను టీడీపీ నేతలు చావబాదారు.ప్రస్తుతం వారు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన ఈ క్యాసినో కల్చర్ ను ఇప్పుడు కావలి ప్రాంతానికి తీసుకురావడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.






## క్వారీ వలన నష్టపోయిన రైతులకు...

# బకాయి నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి**

**సోమందేపల్లి మార్చి 21 సూర్య న్యూస్** రైతుల సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లా డుతూ,సోమందేపల్లి మండలం నల్లగొంద్రాయనపల్లి గ్రామానికి



చెందిన సుమారు 26 రైతులు సోమందేపల్లి చెరువు కింద సాగు చేసుకుంటున్నారు.వీరి భూములకు అనుకోని, చెరువు లో క్వారీ కోసం రహదారి ఏర్పాటు చేసుకొన్నారు.క్వారీ నుంచి రవాణా కోసం చేరువులోఅక్రమంగా ఏర్పాటు చేసుకొన్నా దారిగుండా పెద్ద వాహనాలు పోతు వస్తుండడం వలన, క్వారీ బ్లాస్ట్, ఇతర పనుల వలన రైతుల పంటలకు నష్టం వస్తుందని రైతులు నిరసన తెలుపగా, క్వారీ యజమాని రైతులతో 2017 నుంచి 2027వరకు,10సంవత్సరాలపాటు ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం చెలిస్తాను అని రైతులందరికి అగ్రిమెంట్ చేసియిచ్చాడు. 2017 నుంచి 2021వరకు,5 సంవత్సరాల డబ్బును రెండు దఫాలుగా చెల్లించాడు, 2021 నుంచి 2025 వరకు 5సంవత్సరాల నష్ట పరిహారం ఇవ్వకుండా క్వారీ యజమాని కాలయాపన చేస్తున్నారు.ఇప్పటికే రైతులు పలు సమస్య లో వున్నారు.పంటలకు గిట్టుబాటు ధర లేదు, డైరీ లకు పాలు పొసే,పాల రైతులు నష్టపోతున్నారు.వెంటనే క్వారీ యజమాని స్పందించి రైతులకు 5సంవత్సరాల నష్టపరిహారం చెల్లించాలని,లేనిచో రైతులఅందరు ఐక్యంగా పోలీసు వారికీ ఫిర్యాదుచేసి,సమస్య పరిష్కరంఆయె వరకు ఏపీ రైతు సంఘం రైతుల తరపున పోరాటం చేస్తామని తెలుపు తున్నాం,మరియు సోమందేపల్లి చెరువుకు అనుకోని పోతున్న హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువును,నీటితో నింపి,త్రాగు, సాగు నీటి సమస్య పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈకార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు రాజ్ గోపాల్, శీల నారాయణ స్వామి, కొండా వెంకటేష్, బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప,రైతులు విజయ్ భాస్కర్ రామకృష్ణ, గోపాల్,వెంకటేశు లు,రామచంద్ర,జయకృష్ణ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ముఖ్య నేతల సమావేశంలో....

# వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మార్చి 21 సూర్య న్యూస్:** మార్చి 27వ తేదీన జరగబోయే ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కార్యాలయం నందు జరిగిన ఉమ్మడి కడప జిల్లా జడ్పిటిసిల సమావేశమునకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు హాజరై జడ్పీ ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలను నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద మోరాయించిన మోటరు కు

# తక్షణమే మరమ్మతులు

**మున్సిపల్ చైర్మన్ కమిషనర్**

**హిందూపురం మార్చి 21సూర్య న్యూస్** హిందూపురానికి తాగునీటిని అందిస్తున్న గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున మోటార్ మో రాయించింది అన్న సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు సిబ్బందితో ఉదయమే గొల్లపల్లి రిజర్వాయర్ వద్దకు చేరుకుని యంత్రాలను పరిశీలించారు అనంతపురం నుంచి మెకానిక్లను పిలిపించి వారితో మాట్లాడారు వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా తక్షణ మరమ్మత్తులు చేయించాలని అందుకు కావలసిన పరికరాలు ఇతరత్ర అవసరాలను సమకూరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూపురానికి గొల్లపల్లి రిజర్వాయర్ నుండి రోజు 10 ఏం ఎల్ డి నీరు సరఫరా అవుతుందనీ ఒకసారి విద్యుత్ అంతరాయం చిన్న చిన్న రిపేర్లు వల్ల ఒకరోజు 8 నుండి 9 ఏం ఎల్ డి సరఫరా అవుతుందని అలాంటప్పుడు పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందించలేమని సదరు విషయాన్ని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లామని ఆయన ఆదేశాలతో అందుకోసం ప్రత్యేకంగా సరఫరా సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామన్నారు మరో 15 రోజుల్లో అన్ని పరిస్థితులు సర్దుకుంటాయని నీటి సరఫరా సామర్థ్యం 10 నుండి 16 ఏం ఎల్ డి అందించే విధంగా త్వరగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్,ఆయూబ్, దుర్గా నవీన్, తదితరులు పాల్గొన్నారు.






# నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులు సీజ్ చేసిన ఎంపీఓ జయలలిత**

**వేములపల్లి మార్చి 21సూర్యన్యూస్ :** అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ జయలలిత అన్నారు.వేములపల్లి



మండలంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని అమనగల్లు గ్రామ ప్రజలు ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు 2024 నవంబర్ 06 తేదీన ఫిర్యాదు చేశారు.డిఎల్పిఓ ఆదేశాల మేరకు వేములపల్లి మండల పంచాయతీ అధికారి జయలలిత శుక్రవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులు,నిధుల దుర్వినియోగం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.వారి ఆదేశానుసారం తదుపరి చర్య రికార్డులను డిఎల్పిఓ కు సమర్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## కార్యాలయం ప్రారంభోత్సవానికి....

# భారీగా తరలిరండి:సాకే ఓబ్లేస్ పిలుపు

**పామిడి మార్చి 21 సూర్య న్యూస్** అనంతపురం పట్టణంలో మార్చి 23 వ తేదీన భారతీయ భీమ్ సేన మరియు డీజీపీ సంఘం భారతీయ భీమ్ సేన ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయబోతున్నట్లు భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేసు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజిపి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్, బిబిఎస్ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు హాజరవుతారన్నారు. రేపటి భావితరాల భవిష్యత్తు కోసం, సమానత్వం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం డీజీపీ సంఘం భారతీయ భీమ్ సేన పాటుపడుతుందన్నారు. డీజీపీ సంఘం మరియు భారతీయ భీమ్ సేన ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే, అంబేద్కర్ భావజాలాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్తామన్నారు. అంబేద్కర్ ఉద్యమకారుడు బాబు హర్దాస్ లక్ష్మణ్ నగరాలే 1935లో జై భీమ్ అని నినధించారన్నారు. అదే విధంగా జ్యోతిబాపూలే, అంబేద్కర్ భావజాలాన్ని విశ్వసించే నిబద్ధత గల కార్యకర్తలను భారతీయ భీమ్ సేన ఏర్పాటు చేస్తుందన్నారు. జ్యోతిబాపూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాల ఉద్యమానికి డీజీపీ సంఘం మరియు భారతీయ భీమ్ సేన ముందుంటుంది అన్నారు. ప్రతి గ్రామంలో సమానత్వం గురించిన ఆలోచనలు వ్యాప్తి చెందాలనే ఉద్దేశంతో డీజీపీ సంఘం భారతీయ భీమ్ సేన పనిచేస్తుందన్నారు. రాబోతున్న రోజుల్లో డిజిపి సంఘం. భారతీయ భీమ్ సేన పోరాట పటిమగల భీమ్ సేనను ఏర్పాటు చేస్తామన్నారు. 23వ తారీఖున జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు, అందరూ తప్పకుండా రావాలని ఓబులేసు పిలుపునిచ్చారు.



సూర్య

శనివారం 22 మార్చి, 2025

# కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగు బాగు

**రోడ్లు సుందరమయం- ప్రయాణం సుఖమయం**

**కొత్తపేట ఎమ్మెల్యే నియోజకవర్గ రోడ్లపై ప్రత్యేక దృష్టి**

**కొత్తపేట మార్చి 21 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లన్నీ బాగుపడ్డాయని కొత్తపేట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుబ్బల మూర్తి






అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రోడ్లపై ప్రత్యేక దృష్టి నిలిపి మరమ్మతులు చేపట్టారని. గ్రామాలలో సిమెంట్ రోడ్లు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ %ు% బి రోడ్లపై నూతనంగా రోడ్లు నిర్మిస్తున్నారు.పలు కొత్త రోడ్లకు శంకుస్థాపన చేశారు.పూర్తిగా పాడైన రోడ్లను కొత్త రోడ్లు గాను అక్కడక్కడ గుంతలు ఏర్పడిన రోడ్లను గుంతలు పూడ్చి పాడైనచోట్ల నూతనంగా రోడ్లు వేశారు. దీంతో నియోజకవర్గంలో రోడ్లన్నీ సుందరమయంగా తయారు చేశారని సుఖవంతమైన ప్రయాణం రోడ్లుపై జరుగుతుందని గుబ్బల మూర్తి అన్నారు.గత ప్రభుత్వంలో పెద్ద పెద్ద గుంతలతో రోడ్లపై ప్రయాణం చేయలేని దుస్థితి దాపురించింది. రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకయాతన పడేవారు. ఉదాహరణకు రావులపాలెం నుండి అమలాపురం వెళ్ళుటకు 45 నిమిషాలు పట్టవలసిన సమయం రెండు గంటల పైనే పట్టేది.రోడ్ల ప్రమాద బారినపడి అనేకమంది ఆసుపత్రి పాలయ్యారు. కొంతమంది మరణించారు.ప్రమాదం జరిగిన లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే సమయం మించిపోయి ప్రమాదం అంచుల్లోకి చేరిన వారు ఉన్నారు.. అటువంటి పరిస్థితుల్లో రోడ్లు కోసం పెద్ద ఉద్యమాలే జరిగాయి.అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్ల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశారు.జనసేన బిజెపి ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలే చేపట్టారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు రోడ్లపై వరి నాట్లు నాటారు. చెరువులుగా ఏర్పడిన గుంతలలో పడవ ప్రయాణం చేస్తూ విన్నూత రీతిలో నిరసన తెలియజేశారు.ప్రతిపక్ష పార్టీ ఉద్యమానికి తలవొగ్గి అప్పటి ప్రభుత్వం కొన్ని రోడ్లు వేశారు.అభివృద్ధిలో రోడ్లు కూడా భాగస్వామ్యం అనే ఆలోచనతోనే ఎప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు రోడ్లకు ప్రాధాన్యతిచ్చి రోడ్లకు నిధులు కేటాయిస్తారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో రోడ్లు బాగుంటాయనేది ప్రజల నమ్మకం. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అడగకుండానే కూటమి ప్రభుత్వంలో రోడ్డు నిర్మిస్తున్నారు.రోడ్లపై ప్రయాణం నరకయాతనకు విముక్తి కలిగి ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణం చేస్తున్నారు. రోడ్లు ఎక్కడికక్కడ బాగుపడడంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు.ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే చేసేది మంచి ప్రభుత్వం రాష్ట్రంలో మంచి ప్రభుత్వ నడుస్తుందని ప్రజలు అనుకుంటూన్నారు అని అన్నారు.

# రైతులు బాగుంటే దేశం బాగుంటుంది

**రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి**


**నంద్యాల మార్చి 21 సూర్య న్యూస్:** భారతదేశానికి రైతులే వెన్నముక,రైతులు బాగుంటే దేశం బాగుంటుందని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు.విజయవాడలో




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ 62 వ పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది.ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి డైరెక్టర్లు ఆనేపు రామ కృష్ణ నాయుడు,వెంకట రత్నం,కె. సి.హరి, తాతి రెడ్డి తులసిరెడ్డి, వంగల శశి భూషన్ రెడ్డి,గుండు బోగుల నరసింహారావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి రైతులు వెన్నముక అంటారు,రైతులు బాగుంటేనే దేశం బాగుపడుతుందని అన్నారు.రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పిస్తే ,రైతులు ఉత్సాహంగా పంటలు పండించి ఆహారం కొరత లేకుండా చూస్తారని అన్నారు.ప్రధానంగా రబీ,ఖరీఫ్ సీజన్ లలో రైతులకు ఎరువుల సమస్య పట్టి పీడిస్తుంది అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు పంటలు పండించే సీజన్ ముందు ఆయా జిల్లాల్లో సాగు విస్తరణ ప్రణాలికలు సిద్ధం చేసుకొని పంటలకు సరిపడ ఎరవుల వివరాలు ముందుగా ప్రభుత్వానికి అందిస్తే రైతులకు ఎరువుల కొరత ఉండదని అన్నారు.అధికారులు రబీ,ఖరీఫ్ సీజన్లను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎరువులు నిత్యం అందుబాటులో పెట్టాలని కోరారు.ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ,గిట్టు బాటు ధర కల్పిస్తే రైతులు ఆనందంగా ఉంటారన్నారు.కర్నూల్,నంద్యాల ప్రాంతాల్లో జొన్నలు కొనుగోలు చేయాలని కోరారు.రైతులకు ఎరువులు,గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

# డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గోరంట్ల విద్యార్థి

**గోరంట్ల మార్చి 21 సూర్య న్యూస్** సినీ నటులు డాక్టర్ మోహన్ బాబు డీమ్డ్ విశ్వ విద్యాలయంలో 2021-2024 మూడేళ్ల డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో షేక్



షంషీర్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఎం.బి. విశ్వ విద్యాలయంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో తెలుగు, తమిళ నటులు శరత్ కుమార్, సినీ దర్శకులు గోపాల్ చేతుల మీదుగా షంషీర్ గోల్డ్ మెడల్తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. గోరంట్ల పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డున పండ్ల దుకాణం నిర్వహిస్తున్న జాఫర్ వలీ సోదరుడు దివంగత షేక్ ఫరీద్, ముంతాజ్ దంపతుల ద్వితీయ కుమారుడు షేక్ షంషీర్. తండ్రి పళ్ల దుకాణం నిర్వహిస్తుండే వాడు. బూదిలి వద్ద పిడుగుపాటుకు తండ్రి ఫరీద్ మృతి చెందాడు. ఇతనికి షాహిద్, షంషీర్ లు కుమారులు ఉన్నారు. అప్పటి నుంచి తల్లి ముంతాజ్ దర్జీ పనులు చేస్తూ ఇద్దరు కుమారులను చదివిస్తోంది. పెద్ద కుమారుడు ఇదే విశ్వవిద్యాలయంలో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతుండగా.. చిన్నోడు షంషీర్ డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ మూడేళ్ల పరీక్షల్లో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతో పెదనాన్న జాఫర్ వలీ, తల్లి ముంతాజ్, మామ అజ్మతుల్లాతో పాటు ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందలు తెలిపారు.

# భవిష్యత్తు తరాలకు ఈ రిజర్వేషన్ల వర్గీకరణ మందకృష్ణ మాదిగ ఆశయం

## ఎం.ఆర్.పి.ఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సమావేశం

**ఆత్రేయపురం మార్చి 21 సూర్య న్యూస్:** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమావేశం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు రాచర్ల అరుణకుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవ మాదిగ , జిల్లా ఎం.ఎస్.పి ప్రదాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ , తోత్తరమూడి శ్రీనివాస్ మాదిగ, కముజు శ్రీను మాదిగ పాల్గొని మొదటగా బాబు జగజ్జీవన్ రాం పాల్గొని విగ్రహానికిపూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న 30 ఏళ్లుగా జాతి కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, జాతిని అనునిత్యం మేలు కొలుపుతూ, మాదిగ జాతి 100 తరాల భవిష్యత్తు అయిన రిజర్వేషన్ల వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా సుదీర్ఘ పోరాటం చేసి ఫలాలను జాతికి అందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశయాలకు అందుకు సహకరించిన దేశ ప్రదాని నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి , కొత్తపేట శాశనసభ్యులు బండారు సత్యానందరావు కి పాలాభిషేకం చేస్తున్నామన్నారు, అనంతరం స్వీట్స్ పంచుకొని





ఆనందోత్సవాలు జరుపుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భంగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, క్యాబినెట్లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన గౌరవ మంత్రులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ మరియు నాయకులకు..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి తరపున, కొత్తపేట నియోజకవర్గం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనమైన నివాళులు అర్పించండం జరిగింది. ఈ సమావేశంలో ముప్పిడి రాజు - మండల ఎం.ఎస్.పి అధ్యక్షులు, పోసిపో మీరా సాహేబ్, రావులపాలెం మండల ఎం.ఆర్.పి.ఎస్.%ు% ఎం.ఎస్.పి అధ్యక్షులు కొడమంచిలి చిరంజీవి, యార్లగడ్డ మమ్ము, కాకిలేటి శ్రీను, పల్లేటి నరసయ్య, దిరిసిన ఆంజనేయులు, యార్లగడ్డ సుదీర్, లంక ప్రేమకుమార్, ప్రవీణ్, కొమ్మర సత్తియ్య, కొమ్మర రాంబాబు, మనోహర్, కొలురి సుందరరావు , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న నాగేశ్వరరావు

# పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే

**రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆపరేషన్ చేయించుకున్న రఫీకి అండగా నిలిచిన ఏపీడబ్ల్యూజే నాయకులు**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 21సూర్య న్యూస్:** కృష్ణా జిల్లా విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జ్, ఏపీయూడబ్ల్యూజే నాయకుడు వీరపనేని నాగేశ్వరరావును మచిలీపట్నం





ఏపీయూడబ్ల్యూజే నాయకులు బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన నాగేశ్వరరావుకు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన విషయం విధితమే. ఆపరేషన్ అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల డిశ్చార్జ్ ఐ ఇంటికి చేరుకున్న నాగేశ్వరరావును ఏపీయూడబ్ల్యూజే నాయకులు బుధ వారం కలిసి పలకరించారు. అధైర్య పడోద్దు యూనియన్ అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదని జర్నలిజంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంను కాపాడుకుంటూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని యువకులకు సూచించారు. తనను ఉదాహరణగా తీసుకుని ఆరోగ్యం పట్ల అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అనంతరం యూనియన్ నాయకులు మచిలీపట్నం యూనియన్ సభ్యుడు, పవర్ న్యూస్ ఎడిటర్ రఫీని కలిశారు. ఇటీవల విజయవాడ నుండి మచిలీపట్నం వైపు బైక్ పై వస్తున్న రఫీ రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధతమే. ఈ నేపథ్యంలో యూనియన్ నాయకులు భాస్కరపురంలోని రఫీ స్వగృహానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. జరిగిన విషయాన్ని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. రఫీ, నాగేశ్వరరావు లు వీలైనంత త్వరగా కోలుకుని విధులకు హాజరు అవ్వాలని నాయకులు మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇరువురికి ధైర్యం చెప్పారు. ఇరువురిని పరామర్శించిన వారిలో యూనియన్ జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, కృష్ణా జిల్లా రూరల్ యూనిట్ ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్, మచిలీపట్నం యూనిట్ నాయకులు సునీల్, సురేష్, షరీఫ్, కౌసర్, లాజర్, పి జాషువా, కిషోర్ కుమార్, చక్రవర్తి, శశి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## ముంతాజ్ హెూటల్ కు కేటాయించిన స్థలం రద్దు

**బీసీవై పార్టీ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి**

**రాయదుర్గం మార్చి 21 సూర్య న్యూస్** పట్టణంలో బీసీవై పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల పరిధిలో ముంతాజ్ హెూటల్ కు కేటాయించిన




భూమిని రద్దు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తమ బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ప్రభుత్వం ముందు ఉంచిన మిగిలిన డిమాండ్లపై కూడా సానుకూలంగా నిర్ణయం త్వరలోనే తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాలు, కులాలు ,వ్యాపారాలకు సంబంధం లేకుండా కేవలం భక్తుల సౌకర్యార్థం, స్వామివారి పవిత్రత కోసం ప్రస్తుత ప్రభుత్వం పాటుపడాలని కోరారు. ముఖ్యంగా పాలకవర్గం ప్రక్షాళన,విఐపి దర్శనాల రద్దు,సొంత గోశాల ఏర్పాటు వంటి మా పార్టీ డిమాండ్లను పరిశీలించి తిరుమలకు పూర్తిస్థాయిలో మంచి చేస్తారని విజ్ఞప్తించారు. గత ప్రభుత్వం అన్యమతస్తులకు తిరుపతిలో భూములను కేటాయించిన జీవోను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

# అంతర్జాతీయ అటవీ దినోత్సవ కార్యక్రమం

**గుంతకల్లు మార్చి 21 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి కళాశాల లో ఎన్ఎస్ఎస్ జువాలజీ బాటని డిపార్ట్మెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం జరిగినది. ఈ




కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య మాట్లాడుతూ అడవులు మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అడవుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతిలో మానవ కార్యక్రమాల వల్ల జరిగే అనేక నష్టాల నుండి ప్రకృతిలోని అడవులు మానవాళిని కాపాడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని అన్నారు. అడవులు ఉంటేనే వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరుగుతుందని ఆక్సిజన్ లేకపోతే మానవ మానవాళి అంతరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల విభాగం అధిపతి ఆర్.నాగరాజు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జువాలజీ డిపార్ట్మెంట్ అధిపతి అయినా యన్.నారాయణ మరియు బోటని లెక్చరర్ వనజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**స్థానిక పరిశ్రమల్లో యువతకు అవకాశాలు రావాలి:ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి**

**నెల్లూరు మార్చి 21 సూర్య న్యూస్** నూతన పరిశ్రమలో స్థానిక ఉద్యోగులకు ఎక్కువ శాతం ఉపాధి కల్పించాలని శాసనమండలి లో గురువారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర



తలసరి ఆదాయం కొనుగోలు జిఎస్ డిపి పెరగడం ఎంతో సంతోషమన్నారు.దీనికి కారణం 2016లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నం శ్రీ సిటీ కృష్ణపట్నం సేజ్ లను తీసుకొని రావడమేనని గుర్తు చేశారు. పరిశ్రమల స్థాపనకు అణువుగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రాజశేఖర్ రెడ్డి రెండు పోర్టులను తీసుకువచ్చి ఏపీకి అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారని తెలిపారు.గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు నాలుగు పోర్టు ప్రారంభించారని అన్నారు ఇలా ఆంధ్రప్రదేశ్లో విప్లవాత్మకమైన మార్పులు రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పాలనలో మాత్రమే జరిగాయన్నారు అలాగే విద్య వైద్యం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అన్ని విధాలుగా ముందుకు పోతుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి భావించి విలేజ్ హెల్త్ క్లినిక్ గ్రామ వార్డు సచివాలయాలు 17 నూతన వైద్య కళాశాలలో ఇలా అనేక మార్పులు తీసుకురావడంతో ప్రజా జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడి పరిశ్రమలు రావడానికి అనువైన వాతావరణం ఏర్పడిందన్నారు. అంతకు ముందు ప్రభుత్వం కంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎక్కువ పెట్టుబడులు వచ్చి తక్కువ లాండ్ ను వినియోగించుకొని పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అన్ని అభివృద్ధి చెంది ఏపీ పరిశ్రామల స్థాపనకు అణువుగా మారిందన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్లో తలసరి ఆదాయం పెరిగినప్పటికీ పేదరిక నిర్మూలన పూర్తిగా జరగలేదన్నారు పేదరికం పోవాలంటే పూర్తిస్థాయిలో పరిశ్రమల స్థాపన జరగాలన్నారు అయితే కూటమి ప్రభుత్వంలో మంత్రులు దావోస్లో పర్యటించి పరిశ్రమల స్థాపనకు చర్చలు జరిగాయన్నారు ఆ చర్చిలో సఫలీకృతమై ఏపీలో మరిన్ని పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు పరిశ్రమలో ఏర్పాటులో ఎక్కువ శాతం స్థానికులకే ఉద్యోగం కల్పనలో పాటు ఉద్యోగ భద్రత కూడా ఉండాలని వారందరికీ కనీసం వేతనం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

### ఏటా ప్రపంచ వ్యాప్తంగా కోల్పోతున్న అడవులు80 మిలియన్ హెక్టార్లు

### అనేక జీవ వృక్ష పండ్ల వనమూలికలు అడవుల నుండి వస్తున్నాయి...వైకాపా ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి

**గుంతకల్లు మార్చి 21 సూర్య న్యూస్ :** రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద అటవీ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ముక్య అతిథిగా హాజరయిన వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మొక్కలు నాటారు. సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ లో అడవులు తరిగిపోతున్నాయి వాటివల్ల వర్షపాతం తగ్గి కరువులు ఏర్పడుతున్నాయి అన్నారు.ప్రపంచ అటవీ దినోత్సవం 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించబడింది. ప్రస్తుత మరియు ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియజేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం, వివిధ కార్యక్రమాలు జరుపుకుంటారు మరియు అన్ని రకాల అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం మొదటిసారిగా మార్చి 21, 2013న నిర్వహించబడింది.ప్రతి సంవత్సరం 13 మిలియన్ హెక్టార్ల



(32 మిలియన్ ఎకరాలు) కంటే ఎక్కువ అడవులు పోతున్నాయి.ఈ ప్రాంతం దాదాపు ఇంగ్లండ్ పరిమాణంలో ఉంటుంది . అడవులు వెళ్ళినట్లే, అవి స్వీకరించే వృక్ష మరియు జంతు జాతులు కూడా వెళ్తాయి - మొత్తం భూసంబంధమైన జీవవైవిధ్యంలో 80% . మరీ ముఖ్యంగా, వాతావరణ మార్పులో అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. అటవీ నిర్మూలన వల్ల ప్రపంచంలోని 12-18 శాతం కార్బన్ ఉద్గారాలు - ప్రపంచ రవాణా రంగం నుండి వచ్చే మొత్తం సీఓ 2 కి దాదాపు సమానం. అంతే కీలకమైన, ఆరోగ్యకరమైన అడవులు ప్రపంచంలోని ప్రాథమిక ' కార్బన్ సింక్‌లలో ' ఒకటి. నేడు, అడవులు ప్రపంచంలోని 30% కంటే ఎక్కువ భూమిని ఆక్రమించాయి మరియు 60,000 కంటే ఎక్కువ చెట్ల జాతులను కలిగి ఉన్నాయి.ఇంకా గుర్తించబడలేదు. ప్రపంచంలోని దాదాపు 1.6 బిలియన్ల పేద ప్రజలకు అడవులు ఆహారం, పీచు, నీరు మరియు ఔషధాలను అందిస్తాయన్నారు.ఈ సమావేశంలో నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, కాశీ రావు, కోటేశ్వరరావు, హరినాథ్, తేజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వన్నేరప్ప

**హిందూపురం మార్చి 21 సూర్య న్యూస్** స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కే.ఎల్ .వన్నిరప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా పి.వి



రామచంద్రప్ప ఎన్నికయ్యారు.ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారి కేసీ రఘునాథ్ రెడ్డి నోటిఫికేషన్ విడుదల చేశారు. అధ్యక్ష స్థానం కోసం వన్నెరప్ప, కే హెచ్ గోపాల్ నామినేషన్ దాఖలు చేయగా ప్రధాన కార్యదర్శి స్థానం కోసం పివి రామచంద్రప్ప, కృష్ణమూర్తి, మురళి పోటీ పడ్డారు. అయితే సీనియర్ న్యాయవాదులు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో చర్చించి సమన్వయం చేసి ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వన్నిరప్ప అధ్యక్షులుగా, పి.వి రామచంద్రప్ప ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను ఏపీపీ ఇందాద్, సీనియర్ న్యాయవాదులు నాగరాజు, ఏ.నాగరాజు రెడ్డి, రామిరెడ్డి, శివశంకర్ తదితరులు పూలమాలలు వేసి అభినందించారు.ఈ సందర్భంగా వన్నెరప్ప మాట్లాడుతూ, అందరి సహకారంతో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

### ఈనెల 22న జిల్లావ్యాప్తంగా ఫారం పాండు పనులను

# విస్తృతంగా ప్రారంభించాలి

**లక్ష్యం మేరకు ఫారం పాండ్లు, గోకులం షెడ్లు, సిసి రోడ్లలో వందశాతం ప్రగతి**

**సాధించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రామాపురం మార్చి 21 సూర్య న్యూస్:** ఈ నెల 22న "ప్రపంచ జల దినోత్సవాన్ని" పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఫారం పాండు పనులను విస్తృతంగా ప్రారంభించాలని



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని సచివాలయం నుంచి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా 22న శనివారం జిల్లా వ్యాప్తంగా ఫారం పాండు గ్రౌండింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో 11 వేల ఫారం పాండ్లు నిర్మించడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 7432 ఏర్పాటుచేసి 68 ప్రగతి సాధించారన్నారు. అదేవిధంగా పల్లె పండుగలో చేపట్టిన గోకులం షెడ్లు 1200 లక్ష్యానికి గాను 1112 నిర్మించి 92.67శాతం, సీసీ రోడ్లలో 177.76కిమీ లు లక్ష్యానికి 133.41 కిమీ లు నిర్మించి 75% ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. లక్ష్యం మేరకు తప్పనిసరిగా ప్రగతి సాధించాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడరాదని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్సోద్వామా పీడీ వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఎస్ ఈ దయాకర్ రెడ్డి, ఇన్చార్జి డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# ఐ లవ్ మైలవరం లోగో ఆవిష్కరణ




**ఎన్టీఆర్ బ్యూరో మార్చి21 సూర్య న్యూస్ :** మైలవరంలో వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ మైలవరం లోగోను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం పంచాయితీ కార్మికులకు చెత్తను తరలించే రిక్షాలను అందజేశారు.ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఫీట్స్‌తో పడిపోయిన 10వ తరగతి విద్యార్థిని హాస్పిటల్‌కి చేర్చిన

# ట్రాఫిక్ హోమ్ గార్డ్ కోటేశ్వరరావు



**కృష్ణా/బ్యూరో గుడివాడ మార్చి 21 సూర్య న్యూస్:** గుడివాడ త్రివేణి స్కూల్ లో పదోవ తరగతి పరీక్ష రాసి వస్తుండగా అరవ పేటకు చెందిన యువకుడు వికాస్ ఫీట్స్ వచ్చి తండ్రి నడుపుతున్న ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయాడు..గత కొంతకాలంగా పొంగు చూపి బాధ పడుతూ తప్పని సరై 10వ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. ఉదయం నుండి ఎం తినక పోవడం అకస్మాత్తుగా వాహనం మీద నుండి పడిపోయాయాడు, ఏ జి కే స్కూల్ వద్ద విధి నిర్వహణ లో ఉన్న హోమ్ గార్డ్ కోటేశ్వరరావు హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు..కంగారు పడుతున్న వికాస్ తండ్రికి హోమ్ గార్డ్ కోటేశ్వరరావు ధైర్యని ఇచ్చారు.

## ఆదరణ పథకం ప్రణాళికలను రూపొందించడానికి సమావేశం

**చాగల్లు మార్చి 21 సూర్య న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవో ఎంపీడీవో శ్రీదేవి అధ్యక్షతనలో సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదరణ -3 పథకాన్ని ప్రవేశ పెట్టుటకు ప్రణాళికలు రూపొందించటానికి చాగల్లు మండలంలోని కుల వృత్తి సంఘాలతో మరియు వృతిదారులకు ఆధునిక పనిముట్లపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మట్టా వీరాస్వామి, మండల నాయకులు ఆళ్ళ హరిబాబు మరియు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మొదలకు తదితరులు పాల్గొన్నారు.

# కైలాసద్వారం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ

**ఉగాది మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు... మంచినీటి సరఫరా పకడ్బందీగా ఉండాలని ఆదేశం**

**పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు...ఏర్పాట్లను సమీక్షించిన కార్యనిర్వహణాధికారి ఏం. శ్రీనివాసరావు**

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 21 సూర్య న్యూస్** శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు 27.03.2025 నుండి 31.03.2025 వరకు అయిదు రోజులపాటు నిర్వహిం పబడనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాదయాత్రతో క్షేత్రాన్ని చేరుకుంటున్నారు.ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేయడం జరిగింది.కైలాసద్వారం వద్ద భక్తులు పేద తీరేందుకు వీలుగా విశాలమైన తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయబడింది. కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతోంది. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీముని కొలను వరకు తాత్కాలిక పైప్ లైన్ ద్వారా మంచినీరు అందజేయబడుతున్నాయి.కైలాసద్వారం-భీముని కొలను మార్గంలో ఆరు చోట్ల తాత్కాలికంగా 1000 లీటర్ల సామర్థ్యం గల ఆరు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాట్లు చేయబడ్డాయి. అదేవిధంగా కైలాసద్వారం వద్ద 5000 లీటర్ల సామర్థ్యం గల 8 సింటెక్స్ ట్యాంకులు అదనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. కైలాసద్వారం వద్దగల 20 వేల లీటర్ల సామర్థ్యం గల శ్వాశ్వత మంచి నీటి ట్యాంకుల ద్వారా కూడా నీటి సరఫరా చేయడం జరుగుతోంది.కాగా ఈ ఏర్పాట్ల పరిశీలన భాగంగా శుక్రవారం కార్యనిర్వహణాధికారి సంబంధిత ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి కైలాసద్వారం మరియు భీమునికొలను మెట్లమార్గం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా హటకేశ్వరం, సాక్షిగణపతి వద్ద కూడా ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అధికారులందరూ కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లలలో నిమగ్నం కావాలన్నారు.





అనంతరం కార్యనిర్వహణాధికారి కైలాసద్వారం వద్ద కన్నడ స్వచ్ఛంద సేవకులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ దాతలు నిర్వహిస్తున్న అన్నదానానికి దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అక్కడి అన్నదానానికి దేవస్థానం తరపున పాలు, మజ్జిగను అందజేయాలన్నారు. కాగా అక్కడి అన్నదాన నిర్వహణకు దేవస్థానం చలువపందిర్లతో పాటు తాత్కాలిక విద్యుద్దీకరణను కూడా ఏర్పాటు చేసింది. తరువాత కార్యనిర్వహణాధికారి అన్నదాన నిర్వాహకులతో మాట్లాడుతూ తప్పనిసరిగా శుచీ శుభ్రతలను పాటించాలన్నారు. తాజాకూరగాయలనే వాడాలని సూచించారు. ముఖ్యంగా ఆహారపదార్థాలపై ఎప్పటికప్పుడు మూతలు పెడుతుండా లన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ కైలాసద్వారం వద్ద తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కైలాసద్వారం వద్ద భక్తులు కొబ్బరికాయలను సమర్పించే ప్రదేశములలో తగు పారిశుద్ధ్య ఏర్పాట్లు వుండాలన్నారు.ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారి కాలిబాటతో వచ్చే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. కాలిబాటలోని ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందరు కూడా ఆయా ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మ వార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.వి. సుబ్బారెడ్డి (%×/జ%), సంబంధిత సహాయ ఇంజనీర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఇంగ్లీష్ సబ్జెక్ట్

**దేవరపల్లి మార్చి 21సూర్య న్యూస్ :** మండలంలోని శుక్రవారం నాడు జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో దేవరపల్లి మండలం లో ని ఐదు సెంటర్లలోనూ 1024




మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 994 పంది విద్యార్థులు పరీక్షలు రాశారు గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు 1 మందికి రాను 1 ఒక మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాసినారు మొత్తం మీద1024 పరీక్షలు వ్రాయవలసి ఉండగా 995 మంది విద్యార్థులు మాత్రమే వ్రాసినారిని 97.16%అని రెగ్యులర్ విద్యార్థిలు 97.16% మరియు సప్లమెంటరీ విద్యార్థులు100% హాజరైన రా. ని విద్యాశాఖ అధికారులు మాణిక్యం తిరుమల దాసు కె ఆర్ స్ వి వి అప్పారావు తెలియజేసినారు.

### శ్రీ శ్రీ శ్రీ వాసవి కనకా పరమేశ్వరి అమ్మవారి

# 61వ ప్రతిష్టాపన దినోత్సవం

**యాడికి మార్చి 21 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడిలో శుక్రవారం ప్రత్యేక పూజలు





నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి 61వ ప్రతిష్టాపన దినోత్సవ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండి సుప్రభాత సేవ, మహా మంగళహారతి, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, లలితా సహస్రనామాలు పారాయణం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దాదాపుగా 500 మందికి అల్పాహారము, అన్న ప్రసాదము రాత్రికి విందు భోజనము ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య మహిళా సంఘం సంఘం ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం లాగే రథోత్సవము, ప్రసాదం, పసుపు, కుంకుమ పంపిణీ చేయడం జరిగింది. జై వాసవి మాత జై జై వాసవి మాత అంటూ చుట్టూ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్**

**జగ్గయ్యపేట మార్చి21 సూర్య న్యూస్ :** అక్రమ లేఅవుట్లపై చర్యలుతీసుకోవాలని వాటికి సహకరిస్తున్నటువంటి మున్సిపల్ అధికారులపై చట్టపరిమిన చర్యలు తీసుకోవాలని



మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ డిమాండ్ చేశారు.జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలో అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకోకుండా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పట్టించుకోకుండా యథేచ్ఛగా అక్రమ లేఔట్ యజమానులకు సహకరించటం, ప్రభుత్వ ఆదాయానికి మున్సిపల్ అధికారులు, కమిషనర్ ,టౌన్ ప్లానింగ్ అధికారి చైర్మన్ రాఘవేంద్ర సహకారంతో అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే జగ్గయ్యపేట పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ లేఔట్లు వేయటం వలన ప్రభుత్వానికి రావలసిన మున్సిపల్ స్థలాలు సుమారు 20 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది మున్సిపల్ కౌన్సిలర్ గా పలుసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోమని ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినా కనీసం పట్టించుకునే వారు లేరు. ప్రభుత్వంలోని పెద్దలు అండగా ఉండబట్టి ఈ రకంగా అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు అక్రమ లేఔట్లను తాను పరిశీలించానని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ మంత్రి నారాయణ సూచనలు పాటించి ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆదాయాన్ని స్టాంప్ డ్యూటీని ల్యాండ్ కన్వర్షన్ ఫీజు ప్రభుత్వానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకొని ఇకనైనా అక్రమ లేఅవుట్లు వేయకుండా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం లేఔట్లు వేసిన యజమానులకు నోటీసులు ఇచ్చి చట్టపైన చర్యలు తీసుకోవాలని లేనియెడల భవిష్యత్తులో జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ స్థలాలు కనుమరుగై జనాభా పెరుగుదల భవిష్యత్తులో కమ్యూనిటీ కార్యక్రమాలకు స్థలాలు ఉండవని హెచ్చరించారు.

# ముక్కంటి సేవలో హైకోర్టు రిజిస్ట్రారు

**శ్రీకాళహస్తి మార్చి 21సూర్య న్యూస్ :** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రారు వి.శ్రీనివాస శివరాం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు



సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, ఆలయ ఏఈవో విద్యాసాగర్, తనిఖీ అధికారి హరి యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చౌక బారు విమర్శలు మానుకోవాలి

**ఎమ్మెల్సీ విద్యా వ్యవస్థ మీద మాట్లాడడం సిగ్గుచేటు**

**నెల్లూరు మార్చి 21సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థ మీద ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చౌకబారు విమర్శలు మానుకోవాలని తెలుగు యువత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డివి కృష్ణ యాదవ్ అన్నారు. స్థానిక నెల్లూరులోని ప్రెస్ క్లబ్ నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు శాసనమండలి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయం రాష్ట్రంలో విద్య వ్యవస్థ మీద తప్పుడుగా ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు 2019 నుండి 2024 వరకు వైయస్ సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విశ్వవిద్యాలయ ఉపకులపతులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత విసీలుగా వైదొలగడం వెనుక వారు యూనివర్సిటీ నిధులు దుర్వినియోగం గా వాడుకొని అక్రమ ఉద్యోగాల నియామకాలు చేశారని, ఎక్కడ ఎంక్వయిరీ వేస్తారని ముందుగానే జాగ్రత్త పడి రాజీనామాలు చేశారన్నారు. అదే విధంగా ఫీజు రీఎంబర్స్మెంట్ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో 4200 కోట్లకు పైగా బకాయిలు పెట్టి పోతే




వాటి అంచలంచలుగా చెల్లిస్తూ ఉన్న ప్రభుత్వం టిడిపి అని గుర్తు చేశారు.. ఎస్సీ ఎస్టీలకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని విషయం ఎమ్మెల్సీ తెలుసుకోవాలన్నారు.. ముందు ఎమ్మెల్సీగా తమ గెలుపుకు కారణమైన ప్రైవేటు విద్యా ఉద్యోగులను కనీసం వేతనం ఇచ్చేలా అసెంబ్లీలో చర్చి పెడితే బాగుండేదని విమర్శించారు.. అలాగే సంవత్సరంలో వేల కోట్ల ఆదాయం వస్తుందని కార్యకర్తల కోసం కనీసం ఒక 100 కోట్లన్న ఖర్చు పెడతారా అంటూ ప్రశ్నించారు. అదేవిధంగా గత పది సంవత్సరాల్లో ప్రాణం పెట్టి పార్టీ కోసం పనిచేసిన 28 డివిజన్లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఆర్థికంగా అండగా నిలబడితే బావుంటుందంటూ హితవు పలికారు. పర్మిషన్ ఒకచోట కాలేజీ మరో చోట నడిపిస్తున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి మాట్లాడే అర్హత లేదంటూ ఆయన మండిపడ్డారు.

సూర్య

శనివారం 22 మార్చి, 2025

### సాక్షి విలేఖరి శ్రీనివాసులను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**యాడికి మార్చి 21 సూర్య న్యూస్** మండలంలోని చందన గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ చందన గ్రామం నుండి గుత్తికి వెళుతున్న సమయంలో తెల్లవారుజామున మూడు గంటల 50 నిమిషాల సమయంలో శ్రీనివాసులకి యాక్సిడెంట్ జరిగి గాయపడ టంతో కర్నూలు హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం చందన గ్రామానికి వెళ్లి శ్రీనివాసులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### ప్రతి యేడాది ముప్పై గ్రౌండ్లను

# అభివృద్ధి చేయడమే లక్ష్యం :ఎంపీ కేశినేని చిన్ని

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి21 సూర్య న్యూస్** ఎపిలోని 175 నియోజకవర్గాల్లో ఏడాదికి 30 గ్రౌండ్స్ చొప్పున అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రా క్రికెట్



అసోసియేషన్ అధ్యక్షుడు,విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎపిలో ఎసిఎ చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసేందుకు శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య శాఖ మంత్రి లోకేష్ కారణంగా తాను ఎసిఎ అధ్యక్షుడు అయినట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ స్టేడియం పేరు గత ముప్పై ఏళ్ళుగా ఏదైతే వుందో అదే వుందని, ఆ పేరు తొలగించలేదన్నారు. గతంలో వైజాగ్ స్టేడియంలో రెండు ఐపిఎల్ మ్యాచులు జరిగాయి. ఈ సారి కూడా మ్యాచులు నిర్వహించాలని ఢిల్లీ కెప్టెన్స్ ను అడిగాము.అయితే స్టేడియం నిర్వహణ, సదుపాయాల పై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ జిఎమ్ఆర్ యాజమాన్యంతో మాట్లాడగా, స్టేడియం ఆధునికరిస్తే మ్యాచులు నిర్వహణకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలపారు.అమరావతిలో కూడా స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అమరావతిలో నిర్మించబోయే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రెండున్నరేళ్లలో పూర్తి చేయటం జరుగుతుందన్నారు.ఎపికి నేషనల్ గేమ్స్ తో పాటు అన్ని క్రీడలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విజయనగరం, మూలపాడులో క్రికెట్ అకాడమీలను నెలకొల్పబోతున్నట్లు తెలిపారు. ఈఅకాడమీల్లో ట్రైనింగ్ తో పాటు ఎడ్యుకేషన్ కూడా వుంటుందన్నారు. ఐపీఎల్ లో మరింత మంది రాష్ట్రానికి చెందిన ప్లేయర్స్ క్రికెట్ ఆడే విధంగా వసతులు కల్పిస్తామన్నారు. మీడియా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి సీనియర్ నాయకులు నరసింహాచౌదరి పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి ఉపాధి హామీ పనులను మరింత

# సమర్థవంతంగా అమలు చేసేందుకు సంకల్పించాలి

**రైతులను చైతన్యపరచి లక్ష 55 వేల ఫార్మ్ ఫండ్ లను మే లోపు ఏర్పాటు చేయండి**

**వేసవి కాలంలో పని చేసే కూలీలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు తీసుకోండి**

**ఉపాధి హామీ పథకం కింద వచ్చే ఆర్థిక సంవత్సరంలో చిన్న, సన్న కారు రైతులు లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు పెంచేందుకు ప్రణాళిక రూపొందించండి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్**

**కర్నూలు మార్చి 21సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి ఉపాధి హామీ పనులను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సంకల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ కార్యాలయం నుండి ఫార్మ్ ఫండ్ ఏర్పాట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతి, గోకులంల నిర్మాణాల పురోగతి తదితర అంశాల పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 4 వేల 348 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణాలు మొదలుపెట్టి 3 వేల 346 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు... 70 సంవత్సరాల్లో కొన్ని గ్రామాలకు రోడ్లు లేని వాటికి కూడా రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు... మార్చి 29వ తేదిన ఉగాది వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల 348 కిలోమీటర్ల సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేయనున్నామన్నారు.మార్చి 22 వ తేదిన ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా లక్ష 55 వేల ఫార్మ్ ఫండ్ లు రైతుల పొలాలలో చేపట్టి 1 టీ ఎమ్ సి నీటిని సంరక్షించే విధంగా అందరం కలిసి కృషి చేద్దామన్నారు.. ఇవి కేవలం నీటి నిల్వ కే కాకుండా రైతులకు ఆదాయం తీసుకొని వచ్చే పంట సంజీవని లాగా మార్పు చేస్తామన్నారు .. ఫార్మ్ ఫండ్ నిర్మాణాల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయన్నారు.. వర్షపు నీటిని సేకరించడంతో పాటు ఫార్మ్ ఫండ్ చుట్టూ వేసిన మట్టి కట్టల పై కూరగాయల సాగు, అరటి, నిమ్మ, జామ, కరివేపాకు లాంటి ఆదాయం వచ్చే మొక్కలను వేసుకోవచ్చునన్నారు.రైతులను చైతన్యపరచి లక్ష 50 వేల ఫార్మ్ ఫండ్ లను వర్షాలు పడే సమయానికి మే, జూన్ నెలలలోపు ఏర్పాటు చేసినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు.. ఏప్రిల్, మే, జూన్ నెలలో పెద్ద ఎత్తున హాజరయ్యే కూలీలకు పనులు కల్పించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు... వేసవి కాలంలో పని చేసే కూలీలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.. పని ప్రదేశాలకు త్వరగా వచ్చి ఎండ తీవ్రత పెరిగేలోపు కూలీలు ఇళ్లకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పని ప్రదేశాల్లో త్రాగు నీటి సౌకర్యం, ఓఆర్ఎస్, షెడ్ ఏర్పాటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఉపాధి హామీ పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, రైతులకు గ్రామాలకు అభివృద్ధి చేసే విధంగా కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు.ఉపాధి హామీ పథకం కింద వచ్చే ఆర్థిక సంవత్సరంలో చిన్న, సన్న కారు రైతులు లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు.. గోకులంలో నిర్మాణాలకు సంబంధించి రాష్ట్రంలో 22 వేల 599 శాంక్షన్ చేయడం జరిగిందని అందులో 19 వేల 325 ఇప్పటివరకు పూర్తి అయ్యాయి అన్నారు... 4 వేల 348 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణాలు మొదలుపెట్టి 3 వేల 346 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో %వీ+చీ=జు+టా% డైరెక్టర్ షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి వెంకటరమణయ్య , పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటా

**ప్రజా సమస్యలపై పోరాడుతా...నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు మార్చి 21 సూర్య న్యూస్** సర్వేపల్లి ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అని మాజీ మంత్రి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గూడూరు సర్వేపల్లి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఎటువంటి నష్టం వాటిల్లినా, అన్ని విధాలా అండగా నిలుస్తాం అని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో విధ్వంస పాలన కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.ప్రజలకు ఎక్కడ ఎటువంటి సమస్యలు వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం, పరిష్కారం కాకపోతే, న్యాయస్థానాలను ఆశ్రయిద్దాం అని చెప్పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పట్ల వివక్షత ప్రదర్శిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్న వారెవ్వరినీ విడిచిపెట్టం అని చెప్పారు .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన గ్రామాలు, కూటమి ప్రభుత్వ అవినీతి పాలనలో దోపిడీకి గురవుతున్నాయి.పార్టీ కోసం చురుకుగా పనిచేసే





సమర్థవంతమైన కార్యకర్తలను వివిధ స్థాయిలలో పనిచేసే పార్టీ కమిటీలలో స్థానం కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. స్థానిక కార్యకర్తలు నాయకుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి పార్టీ కమిటీలలో అవకాశం కల్పిస్తాం.రైతులు ధాన్యం అమ్ముకోవడానికి కూటమి ప్రభుత్వంలో అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.జగనన్న ముఖ్యమంత్రిగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు జగనన్న 2.%ూ% లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తాం అని చెప్పారు.ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా అతి పెద్ద సేవకుడిగా, నా సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధం ఉన్నానని తెలిపారు.

### ఆలూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన

# షేక్ మహబూబ్ బాషా

**ఆలూరు ( రూరల్ )మార్చి 21 సూర్య న్యూస్:** ఆలూరు మండలం నూతన ఎస్ఐగా షేక్ మహబూబ్ బాషా శుక్రవారం ఆలూరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మండలంలోని ఆయా గ్రామాల వారు శాంతియుతంగా ఉండాలన్నారు. అలాగే గొడవలు, ఇతర పార్టీపరమైనటువంటి వర్గవిభేదాలకు తావివ్వకుండా పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించాలని కోరారు. ముఖ్యంగా ఆలూరు నందు అక్రమ మద్యం, ఇతర వాటిపై కూడా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి శాంతి భద్రతల నడుమ ఆలూరు మండలం ప్రశాంతంగా ఉండేందుకు తాము కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా నిర్మూలనే ధ్యేయంగా నవోదయ 2.0

**ఆలూరు (రూరల్) మార్చి 21 సూర్య న్యూస్:** గ్రామాలలో నాటుసారా నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం నవోదయ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ.లలితా దేవి, ఎస్సై నవీన్ బాబు తదితరులు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం కైరుప్పల, బిల్లేకల్ ,కారుమంచి గ్రామాలలో పర్యటించి నాటు సారా పై విశృత దాడులను నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పించారు. అలాగే సారా తాగిన అమ్మిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నాటు సారా తాగటం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ శాఖ పోలీసులు రంగముని, విజయ్, సోమేశ్, మాలవ్య, తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో

### డి.ఎస్.పి మురళి నాయక్ సూచనలతో

# ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సిలింగ్

**లింగాల మార్చి 21సూర్య న్యూస్:** మండల పరిధిలోని కోమన్నోతల అంబకపల్లి చిన్న కూడా లా పలు గ్రామాల్లో ఉన్న ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ ఎన్.వి రమణ ప్రజల్ని భయభ్రాంతులను గురి చేస్తూ, జన జీవనానికి అంతరాయం కలిగిస్తూ..తీవ్ర ఇబ్బందులు పెడుతున్న వారిగా గుర్తింపు పడిన ట్రబుల్ మాంగర్స్ కు ఇవాళ లింగాల పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరికి ఇబ్బంది కలిగించకుండా స్వేచ్ఛగా జీవించాలని.అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ రాదని, గొడవలకు కారణం కాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని.. వారికి సూచనలు జారీ చేశారు.ఏదైనా అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐ రమణ తోపాటు, లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



### తుంగభద్ర దిగువ కాలువకు..

# వచ్చే నెల 15 వరకు సాగునీరు

**- టీవీ బోర్డు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పి.టిప్పు సుల్తాన్**

**హొళగుంద మార్చి 21 సూర్య న్యూస్:** తుంగభద్ర జలాశయం నుండి ప్రవహించే ఎల్ఎల్సీ కాలువకు వచ్చే నెల 15 వరకు సాగునీటిని యధావిధిగా సరఫరా చేస్తున్నట్లు టీవీ బోర్డు ప్రాజెక్టు కమిటీ (అపెక్స్ కమిటీ) చైర్మన్ పి.టిపూసుల్తాన్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హొలగుంద పరిధిలో ప్రవహించే ఎల్ఎల్సీ కాలువ ను పరిశీలించారు. అనంతరం టీవీ బోర్డు అతిథి గృహం నందు మీడియాతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువపై ఆంధ్ర సరిహద్దు నుండి చింతకుంట వరకు ఆయన కాలువపై ఉన్న డీపీలను పరిశీలించారు. అలాగే కాలువ గట్లు అక్కడక్కడ కోతకు గురయ్యాయని వాటిని మరమ్మతులు చేపట్టే కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ముళ్ళకంపలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే డిపిల వద్ద ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టి ఆయకట్టు రైతులకు చివరి ఎకరా వరకు నీరు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఏఈ షఫీ, ఎల్ ఎల్ సి చిన్న కాలువ ఏఈ ఈశ్వర్, డిసీ కమిటీ చైర్మన్లు,మెంబర్లు, దూదేకుల నాయకులు షేక్షావలి సిద్ధిక్ సాబ్, బేల్దార్ హుసెన్ పీరా సాబ్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథ్, రైతు సంఘం నాయకులు ఎస్. కృష్ణయ్య, దూదేకుల సంఘం నాయకులు, ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.





### పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన

# ఫ్లయింగ్ స్క్వాడ్

**హొళగుంద మార్చి 21 సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 4 పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్ శ్రీనివాసులు మరియు డిప్యూటీ తహసిల్దార్ జగదీష్ లు ఆకస్మికంగా తనిఖీ గావించారు.ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రాలను పరిశీలించి విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా రాస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత చీఫ్ సూపరింటెంట్ మరియు డిపోలదేనని అన్నారు.




### ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను

# విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 21సూర్య న్యూస్ :** ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం పుడిచెర్ల గ్రామ పరిధిలో ఉన్న పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.45 గంటలకు డిప్యూటీ సిఎం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుని అనంతరం పుడిచెర్ల గ్రామ పరిధిలో ఉన్న పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి,తదుపరి బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు, స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించారు.. ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, MGNREGA డైరెక్టర్ షణ్ముక్ కుమార్, జడ్పి సి ఇ ఓ నాసర రెడ్డి ,ఎస్ ఇ పిఆర్ రామచంద్రారెడ్డి,ఎస్ ఇ ఆర్ %ఌ% బి మహేశ్వర్ రెడ్డి,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఇ ట్రాన్స్ కో ఉమాపతి, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంత కుమారి , ఆర్ టి సి ఆర్ఎం శ్రీనివాసులు , కర్నూలు ఆర్ డి ఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకట రమణయ్య, డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పి డి నాగ శివ లీల, డి ఐ పి ఆర్ ఓ జయమ్మ , కర్నూలు డి ఎస్ పి బాబు, ప్రసాద్, డి ఎమ్ సివిల్ సప్లైస్ నాగ సుధ ,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డి ఎం హెచ్ ఓ శాంతి కళ తదితరులు పాల్గొన్నారు.

